ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 25 | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## అరచేతిలో వైకుంఠం చూపడం బాబు
# నైజం

- అభివృద్ధి అంతా తనవల్లేనని బీరాలు పలకడం చంద్రబాబుకు వెన్నుతోపెట్టిన విద్య..
- హైటెక్‌సిటీ అభివృద్ధికీ.. బాబుకు సంబంధం లేదు..
- 20ఏళ్ల పాటు హైదరాబాద్‌కు చంద్రబాబుకు సంబంధమే లేదు..
- వైయస్ ఆర్ హయాం నుంచే హైదరాబాద్ నిజమైన అభివృద్ధి ప్రారంభం..
- ఉద్యోగులకూ, ప్రజలకూ అరచేతిలో వైకుంఠం చూపి పబ్బం గడుపుకోవడం చంద్రబాబు నైజం...
- మీడియా సమావేశంలో మాజీ సిఎం వైయస్ జగన్..



**తాడేపల్లి, అక్టోబర్ 22 :**
ఎవరి హయాంలో అభివృద్ధి జరిగినా అది తన ఖాతాలోకి వేసుకుని చంద్రబాబు బీరాలు పలకడం అయనకు వెన్నుతో పెట్టిన విద్యఅని మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి, ఐటీ రంగం తనతోనే ప్రాంరభమయిందని ఆయన పదేపదే చెప్పుకుంటుంటారని అయితే ఐటీ రంగా కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమైందన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే నగరం బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో ఒకమాట చెప్పి అధికారంలోకి వచ్చాక అరచేతిలో వైకుంఠం చూపుతూ, ప్రజలనూ, ఉద్యోగులనూ మభ్యపెడుతూ మాట్లాడటం ఆయన నైజం అని ఆరోపించారు. ప్రతిదీ తన ఖాతాలోకి వేసుకుని తానే ఉద్ధరించినట్లు బైటికి చెప్పుకుంటూ అంతర్గతంగా ఆయన కుటుంబం లాభపడే విధంగా పరిపాలన కొనసాగించడం చంద్రబాబుకు అలవాటని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలోకే తన బావమర్ది తాగి వచ్చినా ఏమీ మాట్లాడడన్నారు.

వివరాలు 2లో

## హలో ఇక్కడ సీఎం
### భారీ వర్షాలపై సిఎం టెలీ కాన్ఫరెన్
### ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు



**దుబాయ్, అక్టోబర్ 23 :**
రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకో వాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్య మైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని

మిగతా 2లో

## ఏపీని వీడని వానలు

- బంగాళాఖాతంలో కొనసాగుతోన్న ఉపరితల ఆవర్తనం
- అల్పపీడనంగా మారుతుందున్న ఐఎండీ
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు



2లో

## దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికి వచ్చినట్లు వారు దోచుకుంటున్నారు...
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యులు కావద్దు..
- మంత్రులే ఆరోపిస్తున్నా స్పందించలేని బలహీన సిఎం..
- దోచుకునే దండుపాళ్యం రాష్ట్రంలో వుంది...
- సిఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం..



**హైదరాబాద్ అక్టోబర్ 23 :**
సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు,

మిగతా 2లో

## శివ కేశవుల పూజలు
### కార్తీక మాసం ప్రారంభం.... వ్రతాలు నోములకు ప్రత్యేకం



**తిరుమల, అక్టోబర్ 23 :**
హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం

2లో

## ఏపీలో కొత్తగా డీడీవో ఆఫీసులు

ఏపీలో కీలక సంస్కరణలు..
కొత్తగా డీడీవో ఆఫీస్‌ల ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ శ్రీకారం...
సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందాలని ఆదేశం..



2లో

## నాడు మాపై చిందులేశారు
# మీరు చేసేదేంటి

నాడు మద్యంపై చిందులేసారు..
ఇప్పుడు మీరు చేస్తోందేంటీ..?
మేము చేసిన అభివృద్ధిని తప్పు బట్టారు.
మీరేం చేస్తున్నారూ..?



2లో

## ఏపీలో అపార అవకాశాలు

- పెట్రో కెమికల్ రంగంలో అపార అవకాశాలు.....
- దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఏపీ...
- పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం....
- ఏపీని భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం...
- డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం...
- ఇన్నోవేషన్ ఎకోసిస్టం బలోపేతం చేస్తాం....
- అబుదాబి పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ....



**అబుదాబీ, అక్టోబర్ 23 :**
దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో

మిగతా 2లో

# అరచేతిలో వైకుంఠం చూపడం బాబు నైజం

(మొదటి పేజి (తరువాయి)

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

**స్కూళ్లలో నాడు-నేడు పనులు ఆగిపోయాయి.. ఇంగ్లీష్ మీడియా చదువులు గాలికి ఎగిరిపోయాయి.. గోరుముద్ద పథకం నిర్వీర్యం అయిపోయింది. విద్యాదీవెన, వసతి దీవెన సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైద్యరంగం.. ఆరోగ్యశ్రీ నీరుగారిపోయింది. చంద్రబాబు పుణ్యాన పేదవాడికి వైద్యం అందించాల్సిన ఆస్పత్రులు ధర్నాలు చేస్తున్నాయి. కనీసం రూ.5 కోట్ల టర్న్ ఓవర్ లేని మనిషికి.. 104, 108 సర్వీసులను అప్పజెప్పారు. మా హయాంలో మెడికల్ కాలేజీలు తెస్తే.. 10 కాలేజీలను నెమ్మదిగా అయినా పూర్తి చేయాల్సి పోయి ప్రైవేటీకరణకు అప్పజెప్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా.. రాష్ట్రవ్యాప్తంగా రచ్చబండ పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతోంది.అసెంబ్లీలో బాలకృష్ణ కామెంట్లు.. పవన్ కల్యాణ్ మౌనంపై ఓ రిపోర్టర్ వైఎస్ జగన్‌న్ను స్పందన కోరారు. "అసెంబ్లీక్ మాట్లాడాల్సింది ఏంటి? ఆయన మాట్లాడింది ఏంటి?. పనిపాట లేని సంభాషణ చేశారు. బాలకృష్ణ అసెంబ్లీలో తా**



మాట్లాడారు. తాగి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీకి ఎలా అనుతించారు?. అలా మాట్లాడేందుకు అనుమతించినందు స్పీకర్కు బుద్ధి లేదు. బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో అక్కడే అర్థమవుతోంది. అలా మాట్లాడినందుకు సైకలాజి ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలి" అని జగన్ అన్నారు. ఇదిలా ఉంటే..

శాసనసభలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడిన అంశంపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ తన ప్రస్తావన తీసుకురావడంపై స్పందిస్తూ చిరంజీవి ఆనాడే ఓ ప్రకటన విడుదల చేశారు. సినిమా వాళ్లకు ఎలాంటి అవమానం జరగలేదని, ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తనను సాదరంగా ఆహ్వానించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దర్గాగా సెటిల్‌మెంట్లు.. కేటీఆర్ ఆగ్రహం

(మొదటి పేజి (తరువాయి)

అప్పుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్‌డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు



పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు.

# ఏపీలో అపార అవకాశాలు.. అబుదాబీలో సీఎం

(మొదటి పేజి (తరువాయి)

కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఓఎస్ ఓసీ, ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌తోనూ భేటీఅబుదాబీ చాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్ అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్సూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్నార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్



ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# నాడు మాపై చిందులేసారు.. మీరు చేస్తోందేంటీ

## వైజాగ్‌లో గూగుల్ కోసం రూ 22వేల కోట్లు వదులుకుంటున్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల కోసం 4వేల కోట్లు వెచ్చించలేరా... రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**పుట్టపర్తి, అక్టోబర్ 23 :**

వైసీపీ అధికారంలో వున్నప్పుడు లేనిపోని రాద్ధాంతాలు చేస్తూ మాపై చిందులేసిన మీరు ఇప్పుడేం చేస్తున్నారంటూ కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు వైద్య విద్య అందజేయాలన్న సంకల్పంతో జగన్ మోహన్‌రెడ్డి అనుమతులు తెచ్చి కొన్ని మెడికల్ కళాశాలలను పూర్తి చేశారన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం ఆ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. ఇప్పటికి గత వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసిన పనులు, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు పోనూ సుమారు 4వేల కోట్లు వెచ్చిస్తే మెడికల్ కళాశాలలన్నీ ఉపయోగంలోకి వస్తాయన్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం రూ 22వేల కోట్లు వదిలేస్తున్న కూటమి ప్రభుత్వం పేదలకు ఉపయోగ పడే వైద్య కళాశాలలు పూర్తి చేసేందుకు నాలుగు వేల కోట్లు వెచ్చించి పూర్తి చేయకుండా ప్రైవేటుకు అప్పగించే కుట్రలు చేయడం దుర్మార్గం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా 2లక్షల ఉద్యోగాలొస్తాయని అబద్ధాలు చెబుతూ మభ్యపెడుతున్నారన్నారు. గూగుల్ డేటా సెంటర్‌లో కనీసం 3వేల ఉద్యోగాలు కూడా రావని దేశంలోని మేధావులే చెప్తున్నారన్నారు. గతంలో మద్యం అమ్మకాల విషయంలో అప్పుడు ప్రతిపక్షంలో వున్న టీడీపీ నేతలు వైకాపా పై విషం కక్కారన్నారు. లేనిపోని అవాకులు పేలి జగన్ మోహన్‌రెడ్డిని బదనాం చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే మద్యం విషయంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న పనేంటో చెప్పాలన్నారు. గతంలో వైసీపీ హయాంలో ప్రభుత్వమే మద్యం అమ్మకాలు నిర్వహించిందన్నారు. ఎక్కడ కూడా బెల్టుషాపులు వుండేవి కాదన్నారు. అప్పట్లో జె బ్రాండ్లు అమ్ముతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆడిపోసుకున్న చంద్రబాబు తమరు ఇప్పుడు చేస్తున్న దుర్మార్గమైన పనేంటో మీకు అర్థం అవుతోందా అని ప్రశ్నించారు.మీరు అమ్ముతున్న బ్రాండ్లు పనికిమాలినవే కావడంతో పాటు ఎక్కడ చూసినా కల్తీ మద్యం ఏరులై పారుతోందన్నారు. ప్రతి మద్యం షాపు నుంచి మామూళ్లు తీసుకుంటూ ఒక్కో బెల్టు షాపు ఏర్పాటుకు రూ లక్ష నుంచి రూ 2లక్షల వరకు వసూళ్లు చేస్తోంది నిజం కాదా అన్నారు. మా హయాంలో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నామని ఆడిపోసుకున్న మీరేం చేస్తున్నారో ఒక సారి గుర్తుచేసుకోండన్నారు. కల్తీ మద్యంతో ప్రాణాలకు ముప్పు వాటిల్లదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి గుణాత్మక విద్యనందజేశాం. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు మంచి వైద్యం అందజేశాం. ప్రతి పేదకూ





సంక్షేమాన్ని అందజేశాం. ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లాం. ప్రతి నిమిషం మా నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాన్య ప్రజలు, పేదల అభివృద్ధి గురించే ఆలోచించి పరిపాలన కొనసాగిస్తే మీరు కేవలం కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఊడిగం చేస్తూ రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. చెప్పేవన్నీ శ్రీరంగ నీతులూ.. చేసేవన్నీ పనికిమాలిన పనులేననీ కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.

# హెలో.. ఇక్కడ సిఎం...

(మొదటి పేజి (తరువాయి)

అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# శివ కేశవుల పూజలు.. కార్తీక మాసం

(మొదటి పేజి (తరువాయి)

చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు.31న అక్షయ నవమి, జగద్ధాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు.నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్? నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

# ఏపీని వీడని వానలు



**అమరావతి, అక్టోబర్ 23 :**

బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ఉన్న అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, ప్రస్తుతం బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్ సముద్రానికి సమీపాన ఉన్న ఉపరితల ఆవర్తనం కారణంగా శుక్రవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. వర్షాల నేపథ్యంలో సీఎం సమీక్ష నిర్వహించారు.బంగళాఖాతంలో వరుస అల్పపీడనాలు హడలెత్తిస్తున్నాయి. ఇప్పటికే కొనసాగుతోన్న అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే, బంగాళాఖాతంలో శుక్రవారం మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రెండు అల్పపీడనాల కారణంగా రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉత్తర తమిళనాడు, దక్షిణ అంతర్గత కర్ణాటక పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోంది. ఇది రాగల 24 గంటల్లో క్రమంగా దక్షిణ అంతర్గత కర్ణాటక వైపు ప్రయాణించి మరింత బలహీనపడతుందని పేర్కొన్నారు. అయితే, దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు.తీరం వెంబడి గంటకు 30- 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలకు దూరంగా ఉండాలని సూచించింది.మరోవైపు, బంగాళాఖాతంలో మరో వాతావరణ మార్పు చోటుచేసుకుంది. దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటు 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీఎస్డీఎమ్ఏ తెలిపింది. దీని ప్రభావంతో అక్టోబరు 24న (శుక్రవారం) ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడుతుందని ఆ సంస్థ పేర్కొంది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనించి మరింత బలపడే అవకాశం ఉందని అంచనా వేసింది. అల్పపీడనాలతో విస్తృతంగా వర్షాలు పడుతుందన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.రాష్ట్రంలో వర్షాలపై దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్ష ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతిలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని తెలిపారు. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పోలీస్, నీటిపారుదల, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎం నిర్దేశించారు.

# ఏపీలో కొత్తగా డీడీవో ఆఫీసులు



**అమరావతి, అక్టోబర్ 23 :**

ఆంధ్రప్రదేశ్‌లో కీలక పాలనాపరమైన సంస్కరణలు చోటుచేసుకుంటున్నాయి. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా నవంబర్ 1వ తేదీ నుంచి ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డీడీఓ) కార్యాలయాలు ప్రారంభించనున్నారు. గురువారం (సెప్టెంబర్ 23) పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు.. ప్రజలకు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని.. వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత అధికారులపై ఉందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు(డీడీఓ) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. క్లస్టర్ విధానం రద్దు చేసి.. 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా.. ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చినట్లు చెప్పారు.గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు.. పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## ప్రజల వినతులు వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 23:**
తాడిపత్రి మునిసిపల్ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డిమునిసిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అండర్ డ్రైనేజి, పారిశుద్ధ్యం నిర్వహణ, మంచి నీటి వసతులు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులకు ప్రజల నుంచి వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలని, మునిసిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని సూచించడం జరిగింది. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతిరోజు పరివ్యేక్షించాలని అధికారులను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆదేశించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### పోలీసుస్టేషనుకు తరలింపు ..
### ట్రాక్టర్ల పట్టివేత ఒక్కరోజుతోనే సరిపెడతారా..

**పామిడి, అక్టోబర్ 23:**
పెన్నానదిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లకు గురువారం పట్టుకున్న పోలీసులు వాటిని పోలీసుస్టేషనుకు తరలించారు. పెన్నానది పరివాహక ప్రాంతంలో రోజుకు వందకుపైగానే ట్రాక్టర్లు ఇసుకకు అక్రమంగా తరలిస్తున్నప్పటికీ పట్టించుకుని పోలీస్ యంత్రాంగం జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసుస్టేషన్ తనిఖీ చేసి వెళ్ళిన మరుసటిరోజే పోలీసులు దాడులు చేపట్టి ఇసుకను తరలించుకుపోతున్న తరలించేందుకు వెళ్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషనుకు తరలించటం గమనార్హం. ట్రాక్టర్ల పట్టివేత కార్యక్రమాన్ని ఒక్కరోజుతోనే సరిపెడుతారా.. లేక నిరంతరం చేపడతారా.. అంటూ పలువురు వాఖ్యానిస్తుండటం కొసమెరుపు. అక్రమ ఇసుక రవాణా నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న నేపద్యంలో పెన్నానది పరివాహక ప్రాంతంలో అనునిత్యం ట్రాక్టర్ల రద్దీ జాతరను తలపిస్తుందన్నది పలువురి వాదన. అక్రమ ఇసుక రావాణాదారులకు పన్నానదిలోని ఇసుక కాసుల పంట కురిపిస్తుండగా మామూళ్ళ మత్తులో జోగుతున్న అనేకమంది పోలీసులు సైతం అక్రమ ఇసుక రావాణాదారులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పోలీస్ ఉన్నతాధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిని సారించి ఏదో మొక్కుబడిగా కాకుండా అనునిత్యం ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై మెరుపు దాడులు చేస్తూనే అక్రమ ఇసుక రావాణాదారుల ఆగడాలకు కళ్ళెం వేసి పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పోలీసులకు పట్టుపడ్డ ఇసుక ట్రాక్టర్లు

## గాలివానకు నేలకూలిన అరటి తోట

**ఆత్మకూరు, అక్టోబర్ 23 :**
ఆత్మకూరు గ్రామానికి చెందిన రైతు లక్ష్మన్న తనకున్న ఆరు ఎకరాల పొలంలో అరటి చెట్లు సాగు చేశాడు. కోత దశకు వచ్చిన పంట గాలివానకు పూర్తిగా నేలమట్టం అయిపోయింది. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న గాలులకు అరటి తోట పూర్తిగా నేల కూలిందని రైతు వాపోయాడు. లక్షలు వెచ్చించి పంట సాగు చేస్తే ప్రకృతి ప్రకోపానికి పంట నేల కూలింది అన్నాడు. ప్రభుత్వం తనపై దయ తలచి ఆదుకోవాలని కోరాడు



గాలివానకు నేలకూలిన అరటితోట

## సాధారణ భక్తునిలా స్వామిని దర్శించుకున్న మున్నిపల్ చైర్నన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 23:**
శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజున గురువారం కార్తీక మాసం ఉత్సవాలలో పాల్గొన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు గావించారు. సాధారణ భక్తుల క్యూ లైన్ లో వెళ్లి జేసీ ప్రభాకర్ రెడ్డి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులతో మమేకమై ఉత్సవాల ఏర్పాట్లు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. రానున్న మొదటి కార్తీక సోమవారం ఏర్పాట్లపై ఆలయ కమిటీతో సమీక్ష నిర్వహించారు.



శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

### వినియోగదారునికి ఎన్నో లాభాలు ..
### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు..

**కనేకల్, అక్టోబర్ 23:**
ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యాన్ని ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా వినియోగదారులకు కూటమి ప్రభుత్వం అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం ఈ యాప్ తీసుకొచ్చిందన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే ఓ మద్యం దుకాణంలో "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" పనితీరు గురించి క్యూఆర్ కోడ్ ఈ యాప్ ప్రయోజనాలను సెల్ఫోన్ ద్వారా స్కాన్ ద్వారా పరిశీలించారు. నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పొందగలుగుతున్నామా లేక అది నకిలీ మద్యమా అనే విషయాన్ని ఈ యాప్ ద్వారా వినియోగదారులు



యాప్ పనితీరును ఫోన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ



యాప్ వివరాలను తెలియజేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

తెలుసుకొనే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ యాప్ ప్రయోజనాల గురించి వివరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ఎవరైనా వాళ్ల సెల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవచ్చన్నారు. మద్యం దుకాణానికి వెళ్లి బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం తయారీ సంస్థ.. సరఫరాదారులు ఎప్పుడు ఎక్కడ తయారు చేశారు ప్రభుత్వ ధర తదితర వివరాలన్నీ కనిపిస్తాయన్నారు. దాంతో నకిలీ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు నాణ్యమైన ప్రభుత్వ మద్యాన్ని నిర్ణయించిన ధరకు వినియోగదారుడు పొందగలిగే వెసులుబాటు లభిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నకిలీ బ్రాండ్లు వినియోగించడం ద్వారా వేలమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. లక్షలాదిమంది మంది ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుకున్న ఆనాటి పాలకులను చూశామని నాటి పరిస్థితిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఛేంజ్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, విప్ కాలవ

**బెళుగుప్ప అక్టోబర్ 23:**
బెళుగుప్పకు చెందిన టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున తనయుడు వంశీ వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. గురువారం మండల కేంద్రమైన బెళుగుప్ప శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వనజ దంపతుల ముద్దుల తనయుడు వంశీ, బావమరిది(టీడీపీ సీనియర్ నాయకులు చిన్న వన్నూరప్ప, మాజీ జెడ్పీటిసి రామలక్ష్మమ్మ కుమారుడు) ధనుంజయ, రోజా దంపతుల ముద్దుల కూతురు స్నేహా ల నిశ్చితార్థ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల తోపాటు ఉరవకొండ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన టిడిపి నాయకులు, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ శాఖల మండల అధికారులు, మిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కాబోయే నూతన వధూవరులు వంశీ, రోజా లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మంత్రి పయ్యావుల కేశవ్



కాబోయే నూతన వధూవరులు వంశీ స్నేహను ఆశీర్వదిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ను టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున తలపాగా, పూల హారాలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక నాయకులతో కలసి ముచ్చటించారు.



వంశీ వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్ , ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

## సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వ అనుమతులు కోరాం..
### వాచ్ఎల్సి ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే కాలవ భరోసా.

**కనేకల్, అక్టోబర్ 23:**
సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి రైతులను తప్పక ఆదుకుంటామని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు. కనేకల్ పంచాయితీ పరిధిలోని గంగలాపురం హెచ్ఎల్సీ ఆయకట్టు కింద సాగైనా పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ...తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్న పరిస్థితుల్లో 80 టీఎంసీల నీరు నిల్వ చేయాలని అధికారులు చెప్పడంతో రైతాంగంలో ఆరంభంలో ఆందోళనకు గురి అయ్యారు. అయితే రైతుల పరిస్థితి గమనించి ముఖ్యమంత్రి రైతులు పంటలు పండించుకోవడానికి అవసరమైన నీరు ఇవ్వడంతో పాటు, అవసరమైన ఏర్పాటు పూర్తిస్థాయిలో చేయగలిగారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చొరవ తీసుకోవడం వల్ల నీటిపారుదల నిపుణులు కన్నయ్య నాయుడునీ పంపించి సకాలంలో గేట్ల సమస్యను పరిష్కారం చేయడం వల్ల నీటిని నిల్వ చేయగలిగామన్నారు. ఆ రకంగా ముఖ్యమంత్రి చొరవతో ఈ రోజు రైతుల పంటలు కాపాడగలిగామన్నారు. ఈరోజు పంటలు చూస్తా ఉంటే చాలా ఆనందంగా ఉందన్నారు. పంట దిగుబడులను అమ్ముకోవడానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే 35 వేల మెట్రిక్ టన్నుల



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి జిల్లా అధికారులకు అవసరమైన అనుమతులు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసారి ఆరంభంలో అనుకోకుండా యూరియా కష్టాలు వచ్చిన కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ డబల్ ఇంజన్ కూటమి సర్కార్ అధికారంలో ఉండడం వల్ల సమస్యను త్వరగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఏ రాష్ట్రానికి ఇవ్వనంత ఎక్కువ మోతాదులో మనకు యూరియా కేటాయించడంతో సమస్యను అధికమించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే రైతులకు ఇన్ని రకాల ప్రయోజనాలు చేకూరుతున్నాయని వివరించారు. రైతులందరూ కూటమి ప్రభుత్వానికి చేదోడు, వాదోడుగా నిలవాలని సూచించారు. రైతులు నిండు మనసుతో ఆశీర్వాదాలు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అధికారులు. శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 23:**
ఎమ్మెల్యే నివాసంలో గురువారం తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని 92 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ వైద్యానికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్న 92 కుటుంబాలకు 54,61,355 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందించిన ఆర్థిక చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి రుద్రాక్షల అలంకరణ

**తాడిపత్రి, అక్టోబర్ 23:**
శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీకమాసం ఉత్సవాల్లో భాగంగా రెండవవ రోజు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణలో భాగంగా 5,116 రుద్రాక్షలతో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు నయనానందకరంగా దర్శన భాగ్యం కల్పించారు. దాదాపు ఐదు వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని అర్చకులు రవిశర్మ తెలిపారు.



## తాడిపత్రిలో వ్యక్తి దారుణ హత్య

**తాడిపత్రి, అక్టోబర్ 23:**
స్థానిక సీబీ రోడ్ లోని పోలీస్ క్వార్టర్స్ సమీపంలో గురువారం రాజు (37)ని గుర్తు తెలియని వ్యక్తులు తలపై బండరాళ్లతో కొట్టి గుర్తు పట్టని విధంగా దారుణంగా హత్య చేశారు. తాడిపత్రి పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినది పెయింటర్ రాజు, భగత్ సింగ్ నగర్ వాసిగా గుర్తించామని పట్టణ ఎస్ఐ చిన్న గౌస్ తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



హత్యకు గురైన రాజు

## 26న ఉచిత దంత మెగా వైద్యశిబిరం

### లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు. .
### లయన్స్ క్లబ్ అధ్యక్షులు రఘువీర్..

**పామిడి, అక్టోబర్ 23:**



పట్టణంలోని శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపంలో ఈనెల ఈనెల 26వ తేదీ ఉచిత దంత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్ గురువారం తెలిపారు. అనంతపురంలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో జరగుతున్న ఉచిత దంత మెగా వైద్యశిభిరంలో అన్నిరకాల దంత, చిగుళ్ళ సమస్యలు, దీర్ఘకాలిక దంత సమస్యలకు ప్రముఖ దంత వైద్యనిపుణులు పరీక్షించి అందుకనుగునంగా మందులను, టూత్ పేస్టు, టూత్ బ్రష్ లను అందజేస్తారన్నారు. మండల ప్రజలు ఉచిత దంత మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్ కోరారు.





## అగళి మండలానికి రూ. 3 కోట్లు మంజూరు

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..**
**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**అగళి, అక్టోబర్ 23 :**
అగళి మండలంలో పలు నిర్మాణ అభివృద్ధి పనులకు ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని కరిదాసనపల్లి నుండి మధుడి మెయిన్ రోడ్డు రావుడి ఆంజనేయ టెంపల్ బి.టి రోడ్డుకు రూ,1.50 లక్షలు, రామనపల్లి నుండి ఆంజనేయ దేవాలయం బిటీ రోడ్డుకు కోటి రూపాయలు, మండల కేంద్రంలోని అగళి బీసీ హాస్టల్ కాంపౌండ్ వాల్‌కు 20 లక్షలు, మధూడి గ్రామం సిసి రోడ్డుకు రూ.30 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అగళి మండలాభివృద్ధి పనులకు రూ,3 కోట్లు మంజూరుకు కృషి చేసిన మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి మండల ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల నాయకులు తెలిపారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా డీకే బాబు

**తలుపుల, అక్టోబర్ 23:**
తలుపుల మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా డీకే బాబు (చింతకుంట కృష్ణారెడ్డి) ని నియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఆదేశాలు జారీ చేసినట్లు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మగ్బూల్ బాష ఓ ప్రకటనలో తెలియజేశారు.



ప్రస్తుత మండల కన్వీనర్ ఫయాజ్ భాష స్థానంలో డీకే బాబును మండల కన్వీనర్ గా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం డీకే బాబు తలుపుల గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా ఉంటూ గ్రామ పంచాయతీలో తన సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన నాయకునిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం డీకే బాబు వైకాపా రాయలసీమ జోనల్ సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నూతన మండల కన్వీనర్‌గా నియమించిన డీకే బాబుకు పలువురు నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు లక్ష్మీప్రియ ఎంపిక

**రోళ్ల, అక్టోబర్ 23 :**
జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అండర్-17 వాలీ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.రాయపురం విద్యార్థిని ఎన్.లక్ష్మీప్రియ ఎంపికైనారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రెడ్డి , పి.డి శ్రీనివాస ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని లక్ష్మీప్రియను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో కూడా సత్తా చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాక్షించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని లక్ష్మి ప్రియ

## ఎన్.టి.ఏ. సభ్యత్వ నమోదు

**తనకల్లు, అక్టోబర్ 23:**
తనకల్లు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా గురువారం ఎన్.టి.ఏ. సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ తనకల్లు నల్లగుట్లపల్లి బొంతలపల్లి,చీకటి మానుపల్లి మార్పురి వాండ్ల పల్లి, ముత్యాల వాండ్ల పల్లి, గ్రామాలలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ సకాలంలో పిఆర్సి, డి ఎ,అరియర్స్ సరెండర్ లీవులు మంజూరు చేయాలని తెలియజేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డి.ఎ పట్ల కూటమి ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లలితమ్మ, మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్.టి.ఏ. సభ్యత్వం నమోదు చేస్తున్న అధ్యాపకులు

## టెట్ నుండి ఉపాధ్యాయులను మినహాయించండి

**ఎస్‌టియు నాయకులు..**

**నంబులపూలకుంట, అక్టోబర్ 23:**
టెట్ రాయకుండా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు టెట్ పరీక్ష తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జవహర్ డిమాండ్ చేశారు. గురువారం కదిరి మండలం ఎస్‌టియు సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ 2010కి ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు సర్వీసులో కొనసాగాలన్న పదోన్నతులు పొందాలన్నా రెండేళ్లలోపే టెట్ ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు నిబంధనతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఐదేళ్ల లోపు సర్వీస్ ఉన్నవారిని మినహాయింపు ఇస్తూ ఐదేళ్లకు పైబడి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు రెండేళ్లలోపు 'టెట్' రాసి ఉత్తీర్ణులు కావాలని లేకపోతే ఉద్యోగం వదులుకోవడమో స్వచ్ఛంద పదవీ విరమణ చేయడమో చేయాలని



సభ్యత్వం నమోదు నిర్వహిస్తున్న జిల్లా ఎస్‌టియు నాయకులు



సభ్యత్వం నమోదు నిర్వహిస్తున్న జిల్లా ఎస్‌టియు నాయకులు

సుప్రీం కోర్ట్ తెలిపిన నేపథ్యంలో తక్షణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ నియామకాలప్పుడు లేని నిబంధన ఇప్పుడు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. 20, 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు అనుభవమే గొప్ప అర్హత అని తెలిపారు. వెంటనే ప్రభుత్వాలు చొరవ చూపి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని కోరారు. మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత వివరంగా ఉందని వెంటనే పని సర్దుబాటు ద్వారా ఉపాధ్యాయులను నియమించాలని, అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిషన్ ను నియమించి, 30 శాతం మధ్యంతరపుతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీ ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎన్ వి ఎన్ ప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి నాయక్ ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**

## జ్వాలాపురంలో సంతకాల సేకరణ

**బత్తలపల్లి, అక్టోబర్ 23:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బత్తలపల్లి మండలం జ్వాలాపురం గ్రామంలో పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ఏకంగా 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల నాటికి ఏడు కాలేజీలను పూర్తి చేసి, మిగతా వాటి నిర్మాణాన్ని వేగవంతం చేశారని తెలిపారు. అయితే, 2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం అనేది రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కుపై జరుగుతున్న దాడిగా ఆయన అభివర్ణించారు. ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య,విద్య దూరం అవుతుందని, ఫీజులు పెరిగిపోతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం, సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటు లో లేకుండా పోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.?ప్రైవేటీకరణ జరిగితే జరిగే నష్టాన్ని



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్న జ్వాలాపురం గ్రామస్తులు

ప్రజలకు వివరించి, ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, నరసింహారెడ్డి, మంజునాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సీతారాం రెడ్డి, బి నరసింహారెడ్డి, మణికంఠ రెడ్డి, శంకరయ్య, రమణారెడ్డి, పుల్లన్న, నడిపి వెంకట్ రాముడు, సురేంద్ర, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**అగళి, అక్టోబర్ 23 :**
ఎస్‌జియఫ్ గేమ్స్ మండల స్థాయి అండర్ 14/17 బాయ్స్ మీట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిచారు .ఇందులో భాగంగా ఆదర్శపాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. 100 పరుగు పందెంలో అండర్ 14,17 విభాగంలో మొదటి స్థానం,200మీటర్ లో మొదటి స్థానం లాంగ్ జంప్



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందిస్తున్న పిడి నారాయణస్వామి



కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

షాట్ పుట్ అండర్ 14/17 విభాగంలో మొదటిస్థానం సాధించారు. అదే విధంగా కబడ్డీ, వాలీబాల్,షటిల్ బాడ్మింటన్ మొదటి స్థానంలో గెలుపొందారు మొదటి స్థానంలో విజయం సాధించిన విద్యార్థులకు పిడి నారాయణ స్వామి బహుమతులను అందించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా విజయం సాధించిన విద్యార్థులకు అలాగే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించి గేమ్స్ లో విజయం సాధించడానికి కృషి చేసిన పిడి నారాయణ స్వామికి ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి అభినందనలు తెలియజేశారు.

## సి.జి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**

**తనకల్లు, అక్టోబర్ 23:**
ఎగువ కురిసిన వర్షాలకు తనకల్లు మండల పరిధిలోని సి.జి. ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో గురువారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ కురిసిన వర్షాలకు ప్రాజెక్ట్ పూర్తిగా నిండిపోయిందని ఈ ఏడాది మండల పరిధిలోని రైతుల భూములు భూగర్భజలాలతో నిండుగాఉన్నాయని, బోరు బావులు నీటితో పుష్కలంగా ఉండి రైతులకు పంటలకు జలాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. అనంతరం జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి సంబంధిత శాఖ అధికారులు , మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి , నాయకులు కావడి ప్రవీణ్ కుమార్, సోంపాల్యం నాగభూషణ, రాజారెడ్డి పీజీ మల్లికార్జున తోట సరోజమ్మ, ప్రాజెక్టు చైర్మన్ రామ్మోహన్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సి.జి. ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



సి.జి. ప్రాజెక్ట్ పైకి చేరుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

## రైతు సేవా కేంద్రంలో జిప్సం పంపిణీ

**అమరాపురం, అక్టోబర్ 23:**
అమరాపురం రైతు సేవా కేంద్రంలో గురువారం జిప్సం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ క్లస్టర్ డెమోనిస్ట్రేషన్ కింద మూడు గ్రామాలకు హాలుకూరు, గౌడనకుంట, అమరాపురం జిప్సం వచ్చాయని, అవసరమున్న రైతులు జిప్సం తీసుకోవాలన్నారు. ప్రస్తుతం 200 ప్యాకెట్లు వచ్చాయని, అవసరమైతే మళ్లీ తెప్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల , డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు , సింగిల్ విండో డైరెక్టర్ దాద పీర్ , సీనప్ప మహలింగప్ప, రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ రాఘవేంద్ర, మోహన్ రైతులు పాల్గొన్నారు.



రైతులకు జిప్సం పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి మంజునాథ్ మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు

## రామనపల్లి బీటీ రోడ్డుకు కోటి నిధులు

**కృతజ్ఞతలు తెలిపిన రామనపల్లి గ్రామస్తులు..**

**అగళి, అక్టోబర్ 23 :**
అగళి మండలానికి శాసనసభ్యులు, టీటీడి పాలకమండలి సభ్యులు ఎమ్ఎస్ రాజు, రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం పై రామనపల్లి గ్రామస్థులు కృష్ణప్ప, కాంతరాజు, వాసుదేవ, చలపతి, ప్రకాష్, రామకృష్ణప్ప హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ నిధులలో భాగంగా రామనపల్లి గ్రామానికి కోటి రూపాయలు మంజూరు చేసారు. రామనపల్లి గ్రామంలో సిరాటూ కోడికొండ హైవే నుంచి రామనపల్లి బైలాంజనేయ దేవస్థానం వరకు రోడ్డు లేక గ్రామస్థులు, భక్తులు అనేక ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటం తో ఈ విషయాన్నీ గ్రామస్థులు శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజు,మాజీ శాసనమండలి సభ్యులు తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 10లక్షల రూ. విడుదల చేసి కొంతవరకు సీ సీ రోడ్ నిర్మించారు.ఈ రోడ్డును బైలాంజనేయ స్వామి టెంపుల్ వరకు పొడిగించాలన్న గ్రామస్థుల కోరిక మేరకు శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు ఈ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసారు.ఈ నిధులతో రామనపల్లి నుంచి బైలాంజనేయ స్వామి టెంపుల్ వరకు తారు రోడ్ ను ఏర్పాటు చేస్తారు.ఈ సందర్భంగా రామనపల్లి గ్రామస్తులు శాసనమండలి సభ్యులను కలిసి ఈ ఘనత మీకే దక్కుతుందని తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.ఈ నిధులు విడుదలకు సహకరించిన మండల ముఖ్య నాయకులు జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రామనపల్లి గ్రామస్తులతో పాటు సీనియర్ నాయకులు జడ్పిటిసి ఉమేష్ సోదరుడు శ్రీనివాసాచారి,కరియన్న,ఫీల్డ్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని సన్మానించిన రామనపల్లి గ్రామ ప్రజలు

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 23:**
వాహనదారుల భద్రతను, రోడ్డు భద్రత నియమాలను పెంపొందించే లక్ష్యంతో, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ గురువారం సాయంత్రం సిబ్బందితో కలసి గుమ్మళ్లకుంట టోల్ ప్లాజా వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి సీఐ ప్రభాకర్ వివరించారు.?అంతేకాకుండా, వాహనాల రికార్డులు సరిగా లేని పలువురు వాహనదారులపై నిబంధనల ప్రకారం జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క వాహనదారుడు తమ క్షేమం, ఇతరుల భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని స్పష్టం చేశారు. లైసెన్స్, వాహన పత్రాలు , ఇన్సూరెన్స్ వంటి రికార్డులను ఎల్లప్పుడూ తమ వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సిఐ ప్రభాకర్

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన

**రోళ్ల, అక్టోబర్ 23 :**
రోళ్ళ -2 చిగతుర్పి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను జిల్లా సభ్యులైన సుబ్బారావు,కళాధర్,నాగరాజు సందర్శించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందిస్తున్న సేవలు గురించి ప్రజలను అడిగి తెలుసుకొని అలాగే మాతా శిశు సంరక్షణ సేవల గురించి తెలుసుకొని అలాగే గర్భవతులకు రక్త పరీక్షలు నిర్వహించారు.అబా ఐడీల జనరేషన్ గురించి తెలియజేసారు. ఎచ్ ఎం ఐ ఎస్,సి ఎస్ ఎస్ ఎం రికార్డ్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టీం సి ఎచ్ ఓ కృష్ణవేణి సూపర్వైజర్ శ్రీలక్ష్మీ ఎం ఎల్ ఎచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.



రక్త పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

# తలదాచుకునేందుకు చోటేది ఈరన్నా..

### ఉరుకుంద ఈరన్న ఆలయానికి కోట్లలో ఆదాయం .. కనీస సౌకర్యాలు కరవు కొరవడిన శుభ్రత.. సామాన్య భక్తుల అగచాట్లు ..

**ఆదోని, అక్టోబర్ 23:**
ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానిక వస్తున్న భక్తులు తలదాచుకునేందుకు ఇంత చోటులేక ఇక్కట్లు పడుతున్నారు. భక్తులు రాత్రిపూట నిద్రించేందుకు సరిపడ గదులు లేకపోవడంతో ఆరుబయట, క్యూలైన్లు, టికెట్ కౌంటర్ల వద్ద కునికిపాట్లు పడుతున్నారు. ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి ఏటా కోట్లాది రూపాయల ఆదాయం వస్తోంది. ఈ ఏడు కూడా స్వామివారికి 12 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది. ఈరన్న స్వామి పేదల దేవుడు అని ప్రసిద్ధి. అందువల్ల ఇక్కడికి ఎక్కువగా పేదలు మధ్యతరగతి వాళ్లే ఎక్కువగా వస్తుంటారు.

ఆలయానికి ఏటా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న భక్తుల కు మాత్రం సౌకర్యాలు కరువై ఇక్కట్లు పడుతూ ఈరన్న స్వామిని దర్శించుకోవడం జరుగుతుంది. భక్తులు ఎక్కువగా శ్రావణమాసం మొత్తం కూడా లక్షలాదిమంది వస్తారు. కార్తీక మాసంలో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు.. అమావాస్య, స్వామికి విశిష్ట రోజులైనా సోమవారం, గురువారం రోజుల్లో భక్తులు వేల సంఖ్యలో వస్తారు. ఈనెల 21వ తేదీన అమావాస్య కావడంతో భక్తులు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒకవైపు చిన్నచిన్న వర్షపు చినుకులు పడుతూ ఉన్నాయి. కానీ భక్తులకు నిద్రపోవడానికి ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో దర్శనం టికెట్లు ఇస్తున్న క్యూలైన్ల మధ్య, దర్శనానికి వెళ్లే దారి, చెప్పులు వదిలే ప్రాంతంలో, ఆరుబయలు ప్రదేశాలలోనే తారుపాళ్లు , చిరు చాపలు వేసుకుని వందల సంఖ్యలో భక్తులు రాత్రిపూట నిద్రపోయారు. భక్తులు నిర్మించిన గదులు, దేవాలయం వారు నిర్మించిన గదులు క ఉన్నాయి. ఈ గదులలో ఎక్కువ శాతం ఆలయంలో పనిచేస్తున్న పూజారులు, ఇతర ఉద్యోగులు ఉన్నారు. ఉన్న గదులు వస్తున్న భక్తులకు ఏమాత్రం చాలడం లేదు. అంతేకాకుండా ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులు పేద మధ్యతరగతి వాళ్లే కాబట్టి ఎక్కువ శాతం ఆరుబయటనే ప్రసాదాలు వండుకొని అక్కడే భోజనం చేసి అక్కడే నిద్రిస్తుంటారు. భక్తుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉరుకుంద ఈరన్న దేవాలయం వద్ద మొత్తం ప్రాంగణంలో రేకుల షెడ్లు నిర్మిస్తే భక్తులకు ఎంతో సానుకూలంగా ఉంటుంది. పెద్ద ఎత్తున రేకుల షెడ్లు నిర్మించాలని భక్తులు 20 ఏళ్ల నుండి కోరుతున్న దేవాదాయ శాఖ అధికారులు కానీ, ప్రభుత్వం గానీ దేవాలయ కమిటీ సభ్యులు గానీ అసలు పట్టించుకోవడం లేదు.


ఆరుబయట నిద్రిస్తున్న భక్తులు

అందువల్లనే దేవాలయం ప్రాంతంలో ఉన్న పేమెంట్లపైనే భక్తులు వర్షంలో తడుస్తూ నిద్రపోయే పరిస్థితి దాపురించింది. ఏటా ఆదాయం పెరుగుతున్న భక్తులకు సౌకర్యాలు కల్పించలేదు సరి కదా ఆలయ అభివృద్ధి కూడా అంతంత మాత్రంగానే ఉంది. అయితే గత సంవత్సరం ఆలయ అధికారిగా వచ్చిన అధికారి మాత్రం ఆరు నెలల కాలంలోనే దేవాలయానికి కొత్త హంగులు ఏర్పాటు చేసి దేవాలయంలో అభివృద్ధి పనులు చేపట్టారు. తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా దేవాలయం ముందు గణపతి, లక్ష్మీదేవి విగ్రహాలను ప్రతిష్టింపజేసి అక్కడ రేకుల షెడ్లను పెద్ద ఎత్తున వేయించారు. అలాగే పర్మినెంట్ గా క్యూ లైన్ లను కూడా ఏర్పాటు చేయించడం జరిగింది. పూజ విధానంలో కూడా కొత్త విధానాలను తీసుకొని వచ్చారు. ఆలయ పూజారులకు దేవదాయ శాఖ నుంచి జీతాలు వస్తాయి కాబట్టి హారతి తట్టలో వేసే డబ్బులు కూడా దేవాలయ హుండీలో పూజారులు వేసే విధంగా అధికారి చర్యలు తీసుకున్నారు. ఈ అంశం పూజారులకు మింగుడు పడకుండా పోయింది. అభివృద్ధి చేస్తున్న


ఫ్లాట్ ఫారంపై నిద్రపోతున్న భక్తులు

అధికారి రాజకీయాలను లెక్కచేయకుండా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కొంతమేర ఆలయ అభివృద్ధి చేసి అభివృద్ధికి పాటుపడ్డారు. అభివృద్ధి చేస్తున్న అధికారిని కొందరు అనేక అభియోగాలు చేసి రాజకీయ నాయకుల ప్రమేయంతో ఆయనను బదిలీ చేసి కసాపురం ఆంజనేయ స్వామి దేవాలయానికి బదిలీ చేయించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీవారిని ఉరుకుంద ఈరన్న దేవాలయం అధికారినిగా నియమించారు. అయితే శ్రీవాణి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో గతంలో పనిచేసింది. ఆమె పనిచేస్తున్న రోజుల్లో అభివృద్ధి అంతంత మాత్రంగా ఉండేది. శ్రావణమాస ఉత్సవాలలో భక్తుల కోసం తాత్కాలిక ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం అధికారులు కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు నింపుకునేవారు. ఇప్పుడు పర్మినెంట్గా క్యూలైన్లు, ఆలయం ముందు భాగంలో రేకుల షెడ్లతో నిర్మాణం పనులు బదిలీ అయిన అధికారి చేయించారు. శ్రీవాణి అధికారిగా వచ్చినప్పటికీ కనీసం క్యూలైన్లలో శుభ్రత చేయించకపోవడం వల్ల చెప్పుల స్టాండ్ల వద్ద, క్యూ లైన్ భక్తులు మెట్లు ఎక్కే ప్రాంతం వద్ద పరిశుభ్రత లోపించిపోయింది. కనీసం కొన్ని ప్రాంతాల్లో కంపు కొడుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు పెరుగుతున్న అన్నదాన సత్రం విస్తరణ పెరగలేదు. 25 సంవత్సరాల నుంచి 200 మంది మాత్రమే భోజనం చేసే అన్నదాన భోజనశాల ఉంది. భక్తులు గంటల తరబడి భోజనం కోసం వేచి ఉండే పరిస్థితి ఉంది. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొంతమంది భక్తులు అమావాస్య రోజున


బుకింగ్ కౌంటర్ లైన్‌లో నిద్రపోతున్న భక్తులు

భక్తులకు ఉచిత భోజన ఏర్పాటు చేశారు. కాబట్టి భక్తులకు క్యూ లైన్ పక్కనే ఉన్న ఆరుబయల ప్రదేశంలో వెంటనే భక్తులు నిద్రించడానికి పర్మినెంట్గా రేకుల షెడ్లతో నిర్మాణం గానీ లేదా ఇతర ఏర్పాట్లు చేయాలి. లేదంటే భక్తులు ఆరు బయట ప్రదేశాల్లోనే నిద్రపోయే పరిస్థితి ఉంది. శ్రావణ మాసాలలో తాత్కాలిక ఏర్పాట్లు చేయటం వల్ల డబ్బులు వృధా అవుతున్నాయి. కాబట్టి భక్తులకు శాశ్వతంగా ఉండే ఏర్పాట్లు చేసి ఒకపక్క దేవాలయం ఆదాయం కాపాడుతూ మరోపక్క భక్తులు ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఉంది. దేవాలయానికి 400 సంవత్సరాల చరిత్ర ఉంది. దేవాలయంలో అడుగడుగునా అవినీతి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేవాలయంలో పనిచేసే వారు ఒక అధికారి లడ్డు కాంట్రాక్టర్ తీసుకున్నట్టు తెలిసింది. అందువల్ల లడ్డులో కొలత తేడా ఉంది, అంతేకాకుండా నాణ్యతలేని లడ్డు ప్రసాదం అందజేస్తున్నట్లు కూడా భక్తుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని ఆలయ అభివృద్ధి కోసం పనిచేస్తున్న అధికారులను ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి నియమించాలని, అభివృద్ధికి పాటుపడుతున్న అధికారులను బదిలీ చేయరాదని భక్తులు ప్రభుత్వానికి కూడా గతంలోనే విజ్ఞప్తి చేశారు. అయితే ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం మొత్తం రాజకీయాలు ఉండటం రాజకీయ నాయకులకు, తలలు నీలాల, కొబ్బరి సేకరణ, టెంకాయల అమ్మకం, ప్రసాదాల అమ్మకం కాంట్రాక్టర్ నుంచి పర్సంటేజీలు పోవటం జరగడం మూలాన దేవాలయం అభివృద్ధికి అడ్డంకిగా మారింది. దేవాలయం సంబంధించిన కూడా పూర్తి పారదర్శకత లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తుల నుంచి వస్తున్న వెండి, బంగారు మొదలగు వాటిపై కూడా చేతివాటం ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ విధంగా ఆదాయానికే గండి పడటం వల్ల అనుకున్నంత స్థాయిలో ఈరన్న స్వామి దేవాలయం అభివృద్ధి చెందలేదు. భక్తులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు.


కౌంటర్ వద్ద భక్తుల కునికిపాట్లు


జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బంగి హర్షవర్ధన్, నల్లమల అంబేద్కర్

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**పెద్దకడబూరు, అక్టోబర్ 23 :**
అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి చెందిన బంగి హర్షవర్ధన్, పెద్దకడబూరుకు చెందిన నల్లమల అంబేద్కర్ ఎంపికయ్యారు. వీరు సత్యసాయి జిల్లా కొడిగెనహళ్లి ఏపీఆర్జేసీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఇటివల పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో ఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో బంగి హర్షవర్ధన్ ప్రథమ స్థానంలో నిలువగా నల్లమల అంబేద్కర్ 5వ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపిన బంగి హర్షవర్ధన్, నల్లమల అంబేద్కర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో బంగి హర్షవర్ధన్ తండ్రి బంగి పక్కిరప్ప, నల్లమల అంబేద్కర్ తండ్రి నల్లమల మోహన్ సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీశైల మల్లన్న హుండీ లెక్కింపు

**శ్రీశైలం, అక్టోబర్ 23:**
శ్రీశైలం మహా క్షేత్రంలో గత 35 రోజుల నుంచి భక్తులు సమర్పించినకానుకలను గురువారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 4,08,69,958 నగదు 639 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారం, 3 కేజీల 480 గ్రాముల వెండి, పలు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ వచ్చాయి. హుండీ లెక్కింపు సిసి కెమెరాల నిఘా, పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు తెలిపారు.


హుండీ లెక్కింపులో పాల్గొన్న ఆలయ అధికారులు సిబ్బంది శివసేవకులు

## మల్లన్న సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి

**శ్రీశైలం, అక్టోబర్ 23:**
శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను తెలంగాణ హైకోర్టు జడ్జి ఏవీ రెడ్డి గురువారం ఉదయం దర్శించుకుని సేవించుకున్నారు వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్లకు హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారి ఆశీర్వచన మండపంలో జడ్జిని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.


స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తున్న తెలంగాణ హైకోర్టు జడ్జి ఏవి రెడ్డి

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

**కర్నూలు, అక్టోబర్ 23:**
కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు పూర్తిగా దగ్ధమైంది. శుక్రవారం వేకువజామున ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. తొలుత బస్సు ముందు భాగంలో మంటలు అంటుకున్నాయి. ఆతర్వాత క్రమంగా బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. మంటలు చెలరేగడంతో 12 మంది ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళు ండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన ప్రాంతంలో భారీ వర్షం కురిసింది.



## నేరెళ్ల వాగులో వ్యక్తి గల్లంతు

**నెల్లూరు, అక్టోబర్ 23:**
జలదంకి మండలం చామదల గ్రామానికి చెందిన దంపూరు మల్లికార్జున (45) చామదల గ్రామం నుండి బైక్ పై కావలి కి వెళ్లేందుకు తన బైక్ పై నేరెళ్ల వాగు దాటేందుకు కదలడంతో బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ తోపాటు.. మల్లికార్జున కూడ సప్తా పై నుండి వాగులో పడిపోయారు.. ఈ విషయం తెలుసుకున్న జలదంకి తాహసిల్దార్ ప్రమీల అక్కడికి చేరుకున్నారు.. గ్రామస్తులతో మాట్లాడి ప్రమాదానికి గలకారణాలు అడిగి తెలుసుకున్నారు. జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా ఘటన స్థలానికి చేరుకుని తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు.



మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

## నకిలీ మద్యం గుర్తించడానికి ప్రత్యేక యాప్

### టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 23 :**
కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ ను తీసుకొని వచ్చిందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు గ్రామంలోని లక్కీ వైన్ షాప్ వద్ద యాప్ కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. మద్యం కొనే ముందు మద్యం వినియోగదారులు సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే సీసా నెంబర్, తయారీ తేదీ రిటైలర్ పేరు, దుకాణదారుని పేరు, ఎమ్మార్పీ రేటు, బ్రాండ్ పేరు తదితర వివరాలు వస్తాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై రుద్దడానికి వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో డిజిటల్ పేమెంట్స్ లేవని అన్ని అవినీతి మరకలేనని, కోట్ల రూపాయల అవినీతి సొమ్ము అట్ట పెట్లలో , గోల్డ్ బిస్కెట్లు దొరికాయనా ఇలాంటివారు నారా చంద్రబాబు నాయుడుకి అవినీతి మరక అంటించడానికి ప్రయత్నిస్తే తిరిగి మీకే తగులుతుందన్నారు. గతంలో కూడా నారాసుర రక్త చరిత్ర అని బురద చల్లె ప్రయత్నం చేశారన్నారు. చివరికి ఏం జరిగిందో అందరికీ తెలుసునని, చంద్రబాబు నాయుడు విజినరీ లీడర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీ సేవ ఆంజనేయులు, నాయకులు నరసింహులు, మానప్ప, నగేష్, రాజు, ఖాజా, ముక్కరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**పెద్దకడబూరు, అక్టోబర్ 23 :**
పెద్దకడబూరు గ్రామంలో సొసైటీలోని ఖాతాదారులు ప్రధాన మంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ సీఈవో మురళీధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మీ సేవ ఆంజనేయులు గురువారం స్పష్టం చేశారు. సొసైటీలో మొత్తం 2650 మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకానికి ఏడాదికి రూ. 20 చెల్లించాలని, ఈ పథకం ద్వారా రూ. 2 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి ఏడాదికి రూ. 436 చెల్లిస్తే రూ. 2 లక్షలు బీమా లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఖాతాదారులు సైబర్ మోసాలు, నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు బలి కావద్దని కోరారు.


మాట్లాడుతున్న సొసైటీ సీఈవో మురళీధర్ రెడ్డి


## మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుకు ఆత్మీయ సత్కారం

**నెల్లూరు, అక్టోబర్ 23:**
నెల్లూరు జిల్లా , ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఆత్మీయ స్వాగతం పలికి దుస్సాలువతో సత్కరించారు. ఆయన గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయానికి విచ్చేయగా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ నాయకులు పీ వీ చిన సుబ్బయ్య, పత్తి నాగేశ్వరరావు తదితరులు కొమ్మి లక్ష్మయ్యకు ఆత్మీయ స్వాగతం పలికారు . పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా కొమ్మి లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని ఆత్మకూరునియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చానన్నారు.
మౌలిక సదుపాయాలను కల్పన కోసం కృషి చేశానని తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారన్నారు. భవానిపురంలో నెల్లూరు, ప్రకాశం జిల్లా వాసులందరూ కూటమి బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమన్నారు

# మోసగించడం చంద్రబాబు నైజం

### వైకాపా కోటి సంతకాల ఉద్యమం.. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి..

**ఆదోని అక్టోబర్ 23:**
అబద్దాలు చెప్పడం, ప్రజలకు మాయ మాటలు చెప్పడం, ప్రజలను మోసగించడం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నైజం అని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఇందిరా నగర్ వద్ద మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయరాదు అంటూ కోటి సంతకాల ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన మెడికల్ కాలేజీల మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మొదట సంతకం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలను ఇచ్చారని, ఎన్నో పథకాల అమలు చేస్తున్నట్లు ప్రకటించి ఎన్నికల తర్వాత ప్రజలను విస్మరించడం చంద్రబాబు యొక్క అలవాటని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఎంతో కాలం నుంచి కేవలం 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా, ప్రజల ఆరోగ్యం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీలను తీసుకొని వచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి, రైతుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం పట్ల విజన్ ఉన్న నేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు నాయుడు మాత్రం తనకు విజన్ ఉందని చెప్పుకుంటున్నాడు తప్ప పేదలకు సంక్షేమ పథకాలు అందివ్వడంలో కూడా విఫలమయ్యాడని అన్నారు. ఇలాంటి విజన్ చంద్రబాబుకు లేదని అందువల్లనే చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించిన మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరానికి అప్పజెప్పడానికి చర్యలు తీసుకోవడం చాలా శోచనీయం అని విమర్శించారు. విజన్ లేని


కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

నాయకుడు చంద్రబాబు నాయుడు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలనా ఒకే ఒక లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ లను నిర్మించడం జరిగిందని అన్నారు. ఆదోని డివిజన్ లాంటి వెనుకబడ్డ ప్రాంతాలైన పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, నియోజకవర్గాలలో ఉన్న పేద ప్రజలు కర్నూలు, బళ్లారి, హైదరాబాద్, బెంగళూరు లాంటి సుధీర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లలేక ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే ఆర్థికంగా దోపిడికి గురై పొలాలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందన్న ఉద్దేశంతో పేదలకు ఆరోగ్యం అందించడానికి ఆదోనిలో మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగించడం జరిగిందని అన్నారు. అలాంటి లక్ష్యంతో నిర్మించిన మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకంగా వైకాపా పార్టీ పార్టీ తరపున ఆందోళన చేస్తూ ఉందని అన్నారు. ప్రజలు కూడా ఈ ఉద్యమంలో పాల్గొని చంద్రబాబు నాయుడుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆదోనిలో వైకాపా ప్రభుత్వం ఆధ్వర్యంలో 3 00 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగిందని, పాలిటెక్నిక్ భవనానికి నిధులు ఇచ్చి భవన నిర్మాణం చేశామని ఆయన పేర్కొన్నారు, ఆదోని డిగ్రీ కాలేజీ తీసుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను వైకాపా ప్రభుత్వం లోనే అమలు చేసినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక్క పథకం కూడా అమలు కాని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు ఆలోచించుకోవాలని చెప్పారు. ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెట్టాడని విమర్శించారు. ఎన్నికల అయిన తర్వాత చంద్రబాబు నాయుడు ప్రజలను విస్మరించడం జరిగిందని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలలో ప్రైవేట్ పరం చేయకుండా ప్రజలు ఉద్యమించాలని కోరారు. ఎమ్మెల్సీ మధుసూదన్ రావు, మహిళా నాయకురాలు లక్ష్మి, వైకాపా నాయకులు చంద్రకాంత్ రెడ్డి, వైపి గంగాధర్, పరిగెల నారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..**

**అట్లూరు, అక్టోబర్ 23:**



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు మూడు రోజులలో బద్వేల్ నియోజకవర్గంలో మరియు అట్లూరు మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు లోతట్టు ప్రాంతాల నుండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలన్నారు. ముఖ్యంగా వేములూరు సగిలేరు బ్రిడ్జి వద్ద మరియు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దుని అట్లూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డిఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అధికారులు ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకొని రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.



బాధితులకు చెక్కు అందజేస్తున్న చేస్తున్న నేతలు

## ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ బీమా చెక్కు పంపిణీ

**రామకుప్పం, అక్టోబర్ 23:**

ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంకు ద్వారా ప్రమాద బీమాను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,సంస్థ ద్వారా బాధితులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ బీమా లతోపాటు ఇతర వ్యక్తిగత సంస్థల బీమాలు చేసుకోవడం వల్ల ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా అందించమన్నారు. పేద ప్రజలు ఉపాధి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే కుటుంబ పోషణకై జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఎయిర్టెల్ పేమెంట్ ద్వారా ఐదు లక్షల భీమ రావడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు నెంబర్ శాంతారామ్, నేతలు మునస్వామి, చంద్రశేఖర్, వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, చిన్న కృష్ణ ,చలపతి, కృష్ణ నాయక్, ఎయిర్టెల్ జోనల్ మేనేజర్ మహబూబ్ బాషా, మణీ, చంద్రశేఖర్ రవి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**రామకుప్పం, అక్టోబర్ 23:**

స్థానిక శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పునర్నిర్మానానికి ప్రజా ప్రతినిధులు ఘనంగా భూమి పూజ చేశారు. గురువారం ఆలయం వద్ద వేద పండితులు నాగరాజు స్వామి శాస్త్రవేత్తంగా భూమి పూజ చేయించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3.4 కోట్ల నిధులు మంజూరు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మానాన్ని ఆరు నెలలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారాం, నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి ,ఆంజనేయ రెడ్డి, నరసింహులు, సీతాపతి, రామ్మూర్తి, చంద్రశేఖర్, సురేష్ , చిన్ని కృష్ణ, చలపతి, సత్యేంద్ర శేఖర్, కృష్ణా నాయక్, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, విశ్వనాథ్, రఫీ,నందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావుకు బెయిల్

నెల్లూరు, అక్టోబర్ 23:

డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావుపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం పెట్టిన కేసుల్లో నెల్లూరు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో 33 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలైన వీరి చలపతిరావుని జిల్లా జైలు వద్ద మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.



జైలు నుంచి విడుదలైన వీరి చలపతిరావుకు స్వాగతం పలికిన ప్రసన్న కుమార్ రెడ్డి

# కూటమి ప్రభుత్వ పాలనలో సమృద్ధిగా వర్షాలు

**చెరువుల్లో జలహారతి.. మండల నాయకుడు అమర్నాథ్ రెడ్డి..**

**అట్లూరు, అక్టోబర్ 23:**

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, చెరువులు నీటితో కళకళలాడుతూ.. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం అట్లూరు మండలంలో జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా కొండూరు మర్రిమానుకుంటచెరువులో గంగాదేవికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు పసుపు, కుంకుమ, సారే సమర్పించి పూజ చేశారు. గుమ్మడికాయతో హారతి పట్టారు. అనంతరం కొండూరు మర్రిమానుకుంట చెరువులో నిర్వహించిన జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరువు నీటిలో పూజలు నిర్వహించి హారతి సమర్పించారు. ఈ సందర్భంగాఅమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని.. అటు సంక్షేమ పథకాలు, ఇటు అభివృద్ధి పనులతో సంతోషంగా ఉన్నారన్నారు. వర్షాలు సంమృద్ధిగా కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారతారని, రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మెంబర్ బత్తల వెంకట సుబ్బయ్య ,వేముల దిమ్మెలు.వెంకటసుబ్బయ్య, బాణాల సంటయ్య , బాణాల సుబ్బరాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.



మర్రిమానుకుంటచెరువు వద్ద జలహారతి ఇస్తున్న అట్లూరు మండల మాజీ అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్

# జిల్లాలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం.చిన్ని..**

**బద్వేల్, అక్టోబర్ 23:**

భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం.చిన్ని తెలిపారు.గురువారం నాడు కడప లో జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ గత నాలుగు రోజులు నుండి భారీ నుండి అతి భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్నాయని కడప జిల్లా లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయని దీని వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.మరో వైపు వర్షాలు కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.కావున జిల్లా లోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జిల్లా లో ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్యం అందించాలని కోరారు.అంతే కాకుండా పి హెచ్ సి కేంద్రాలలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా మెడిసిన్స్ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.దీనిని ఆసరాగా చేసుకుని జిల్లా లో ప్రైవేటు ఆసుపత్రులు,ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల విచ్చలవిడిగా ప్రజల వద్ద వచ్చిందంతా గుంజుతున్నారని అన్నారు.వీటుపైన కూడా ప్రస్తుతం తరుణంలో తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే.ఆదిల్,నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం.చిన్ని

# విద్యుత్ సేవలపై ప్రజాదరణ పెంపునకు చర్యలు

**జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. రమణ ..**

**బద్వేల్, అక్టోబర్ 23:**

బద్వేల్ , అట్లూరు మండలాల్లో సిబ్బంది అధికారులతో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. రమణ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రజాదరణ పెంపునకు అవసరమైన చర్యలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించారు. మొదట బద్వేల్ విద్యుత్ కార్యాలయంలో ఏడిఈ కులాయప్ప, ఏఈ శివకుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం అదే అంశంపై అట్లూరు మండలంలోని విద్యుత్ కార్యాలయంలో అట్లూరు ఏఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరచడం, విద్యుత్ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా యస్. రమణ మాట్లాడుతూ జిల్లాలోనే తక్కువగా బద్వేల్ మండలంలో ప్రజాదరణ 51.25 శాతం, అట్లూరు మండలంలో 46.15 శాతంగా నమోదైనట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం, లో వోల్టేజ్ వంటి సమస్యలపై ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాల్సిన అవసరాన్ని హితవుగా తెలియజేశారు.
హెడ్క్వార్టర్స్లో నివాసం సిబ్బంది మరియు అధికారులు తమ నియమిత కేంద్రాల్లో నివసిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అంతరాయంలేని విద్యుత్ సరఫరా ఫీడర్లు, ట్రాన్సఫార్మర్లను పర్యవేక్షిస్తూ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించాల్సిన తెలియచేసారు. లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం అవసరమైన ప్రాంతాల్లో క్రొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, నెట్వర్క్ బలోపేతం ద్వారా లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సూచనలను అమలు చేయడం ద్వారా ప్రజల అభిప్రాయం సంస్థపై గణనీయంగా మెరుగుపడి, సంతృప్తికర స్థాయికి చేరుతుందన్నారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో మరింత సమీపంగా ఉండాలని, పారదర్శకత మరియు బాధ్యతాయుత సేవా ధోరణిని పాటించాలన్నారు. ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులయప్ప, ఏ.ఇ లు షర్మిల, శివ, విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. రమణ

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ విజయవంతం చేయండి

*మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న.. సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి ..*

**రోళ్ల, అక్టోబర్ 23 :**



మాట్లాడుతున్న మండల నాయకులు


మండలంలోని రత్నగిరి గ్రామంలో ఈనెల 27న నిర్వహించే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ రార్యక్రమం, బస్ స్టాండ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని రత్నగిరి కమ్యూనిటీ భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మడకశిర శాసన సభ్యులు ఎం ఎస్ రాజు, ఎంపి పార్థసారథి, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, తోపాటు రాష్ట్రావ్యాప్తంగా 15 మంది శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందర్భంగా భారీ సంఖ్యలో నాయకులు హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ

*ఎం ఇ ఓ శ్రీధర్*

**రోళ్ల, అక్టోబర్ 23 :**

స్థానిక మారుతి నగర్ లోని అంగన్వాడీ కేంద్రంతోపాటు ప్రాథమిక పాఠశాలను గురువారం ఎం ఇ ఓ శ్రీధర్ సందర్శించారు. అంగన్వాడి లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.పిల్ల లకు ఇచ్చే పోషక పదార్థాలను పరిశీలించారు. తర్వాత ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రుచి చూసారు. విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలు, హెూలిస్టిక్ కార్డులు, విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు పరిశీలించడం జరిగింది. అలాగే ఆన్లైన్లో ఎఫ్ ఎ 2 మార్కులను నమోదు చేయవలయును. ప్రతిరోజు మార్కులు నమోదు చేశారో లేదో సమీక్ష ఉంటుంది. కాబట్టి వీలైనంత తొందరగా మార్కుల నమోదు చేయాలన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్



రమణారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

## రమణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**అట్లూరు, అక్టోబర్ 23:**

మండలంలోని తంబళ్లగొంది గ్రామపంచాయతీ సోమేశ్వరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రమణారెడ్డిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పరామర్శించారు. ఇటీవల రమణారెడ్డి బద్వేల్ బైనపల్లి వద్ద మోటార్ సైకిల్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సోమేశ్వరం గ్రామంలోని రమణారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాద ఘటన గురుంచి అడిగి తెలుసుకున్నారు. రమణారెడ్డి కు అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి,తెలుగు యువతఅధ్యక్షుడు జై కృష్ణారెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, కొండూరు సర్పంచ్ సుధారాణి, పెద్ద మునిరెడ్డి, చిన్న ముని రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు మునిరెడ్డి,కెవి సుబ్బారెడ్డి కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, వేములూరు అల్లం వెంకటసుబ్బయ్య, ఎరసాల కృష్ణారెడ్డి, పాటూరు చిలిపి కృష్ణారెడ్డి, సాయిబాబా, ఎర్రబలి కేవీ సుబ్బారెడ్డి, మేరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులపై అమలు కాని జీఎస్టీ

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ.. లబోదిబో అంటున్న ప్రజలు ..**

**దువ్వూరు, అక్టోబర్ 23 :**

కేంద్ర ప్రభుత్వం ఇటీవలన ప్రజలకు మేలు జరగాలని పలు వస్తువులపై జీఎస్టీ తగ్గించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు తెలిపేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. అయితే కేవలం అధికారులు చేసిన కార్యక్రమాలు పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయి. క్షేత్రస్థాయిలో నిత్యవసర వస్తువుల ధరలు ఏమాత్రం తగ్గలేదంటూ ప్రజలు వాపోతున్నారు. జీఎస్టీ తగ్గింపుతో నిత్యవసర వస్తువులు తగ్గుతాయని ప్రజలు ఆశించినప్పటికీ కిరాణా షాపులలో ఎలాంటి ధరలు తగ్గలేదు. చక్కెర, పప్పు దినుసులు, కంది బేడలు, కొబ్బెర,పేస్టు, సబ్బులు, వివిధ వస్తువులపై కిలోకు ఐదు రూపాయల నుండి పది రూపాయలు ధరలు తగ్గుతాయని ఆశించినప్పటికీ అవి ఎక్కడ అమలు కాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిత్యవసర వస్తువులపై జిఎస్టి తగ్గింపు ధరలపై కిరాణా షాపుల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. అందుకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.



## కల్తీ మద్యం పేరు వినిపిస్తే కఠిన చర్యలు

**డీసీసీబీ చైర్మన్ మంచూరు ..**

**బద్వేల్, అక్టోబర్ 23:**



రాష్ట్రంల లోకల్తీ మద్యం అన్నమాటే వినిపించ కూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతుందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఇకపై కల్తీ మద్యం ఘటనలు ఎక్కడ వినిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కల్తీ మద్యం ఘటనలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి కూటమి ప్రభుత్వం సురక్ష మొబైల్ యాప్ను తీసుకొచ్చిందని, దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక ఎక్సైజ్ అధికారులు, అధికార యంత్రా గం, మద్యం దుకాణదారులు, నాయకులందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం చరవాణిలో పత్రికా ప్రకటన విడుదల చేశారు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అక్రమ మద్యపాన నివారణ కోసం ప్రజలందరూ సురక్ష యాప్ను ఉపయోగిం చడం తెలుసుకోవాలని, మద్యం కొనుగోలుచేసే ముందు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. మద్యం దుకాణాలు, బార్లు, ప్రీమియం స్టోర్లు సహా అన్ని లైసెన్స్ ప్రాంగణాల్లో ఏపీఎస్బీసీఎల్ ధ్రువీకృత నాణ్యమైన మద్యం విక్రయాలు మాత్రమే జరిగేలా, నకిలీమద్యం వస్తే వెంటనే గుర్తించేలా కూటమి ప్రభుత్వం ఈ వ్యవ స్థను రూపొందించింద న్నారు. కల్తీ మద్యం విక్రయించినట్లు తేలితే స్టాక్ స్వాధీనం చేసుకుని మద్యం దుకాణం లేదా బార్ను వెంటనే సీజ్ చేసి లైసెన్స్ కూడా రద్దు చేస్తామన్నారు. సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితర కూటమి నాయకులు ఉన్నారు.

## శ్రీ వెంగమాంబ ఆలయం అభివృద్ధికి మంత్రి అనం హామీ పట్ల హర్షం

**శాసనసభ్యులు కాకర్లకు ప్రత్యేక అభినందనలు.. మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ ..**

**ఉదయగిరి, అక్టోబర్ 23:**

ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజ్ఞప్తి మేరకు దుత్తలూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నర్రవాడ గ్రామంలో వెలఎన శ్రీ వెంగమాంబ తల్లి దేవస్థానం అభివృద్ధి కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఉదయగిరి పట్టణంలోని చెంచు రామయ్య నగర్ లో ఉన్నటువంటి చంచల బాబు యాదవ్ అతిథి గృహంలో గురువారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో విశాఖకు గూగుల్ హబ్ తీసుకురావడం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు .యువ నాయకులు నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తల చూపు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు ఉందని రాష్ట్రానికి రెండు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, బజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, అంకయ్య యాదవ్, రాజా యాదవ్, అంబటి మస్తాన్, కృష్ణారెడ్డి తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ ..

# కండలేరులో 60 టీఎంసీల సామర్థ్యం మించకుండా చూడాలి

## సర్ ప్లస్ గేట్లకు అనుసంధానంగా కెనాల్ నిర్మాణం జరగలేదు.. బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ..

**నెల్లూరు, అక్టోబర్ 23:**
కండలేరు జలాశయం నిర్మాణంలో అత్యవసర గేట్ల నిర్మాణం జరగలేదని,డ్యాం డి పి ఆర్ లో సర్ప్లు వెంట్ లేనందున డ్యామ్ నిర్మాణం పూర్తయిన తర్వాత సర్ప్ స్ గేట్లను మాత్రం నిర్మించారని, బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు.జలాశయం నుండి వరద నీరు విడుదల చేస్తే, ఆ నీరు పెన్నా నదిలో కలిసే విధంగా కాలువల నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు అధికారులు అత్యవసర కాలువల నిర్మాణాలను విస్మరించాలని పేర్కొన్నారు. తొలిసారి డ్యాం నుండి నీరు బయటకు పంపే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాలువల నిర్మాణం కాకుండా నీటిని విడుదల చేస్తే, పలు గ్రామాలు లోనికి నీరు ప్రవేశిస్తుందని తెలిపారు.గ్రామాల జన జీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండేందుకు 60 టీఎంసీలకు మించకుండా నీటి నిలవలు బ్యాలెన్స్ చేయాలన్నారు.ఈశాన్య రుతుపవనాల ప్రారంభంలోనే సోమశిల కండలేరు జలాశయాలలో నీరుసమృద్ధిగాఉందన్నారు.వర్షాలు నిరంతరం పడుతూ ఉన్నందున వాగులు వంకల ద్వారా జలాశయాల లోనికినీరు వస్తూ ఉందని తెలిపారు. నీటి ఇన్ఫ్లో అంచనా వేస్తూ కండలేరు డ్యామ్ లో మాత్రం అరవై టీఎంసి లు మించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# ఆలయ భూముల కౌలు వేలం పాటలు

**నెల్లూరు, అక్టోబర్ 23 :**
మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ కేంద్రంలోని శ్రీ కైలాస నాద స్వామి వారి దేవస్థానం భూముల కౌలు వేలం పాటలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు పాల్గొని పోటాపోటీగా వేలం పాటలు నిర్వహించారని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆలయానికి చెందిన 57.34 ఎకరాలకు సంబంధించి 12 విభాగాలుగా వేలంపాట్ల నిర్వహించడం జరిగింది. గత ఏడాది ఒక ఏడాది కౌలుకు 11 లక్షల 84 వేల రూపాయలు రాగా ఈ ఏడాదికి సంబంధించి జరిగిన వేలంపాటలలో 15 లక్షల పంతొమ్మిది వేల రూపాయలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఒక ఏడాదికి వేలంపాటలు నిర్వహించడం వల్ల వాతావరణ పరంగా, ధాన్యం ధరల పరంగా రైతులు గత ఏడాది ఇబ్బంది పడడం జరిగిందని అందువల్ల మూడు ఏళ్ల పాటు భూముల కవులు పాడుకున్న వారికే ఉండే విధంగా వేలంపాట నిర్వహించడం జరిగిందని ఆలయ శాశ్వత ట్రస్టీ, ఆలయ శాశ్వత ప్రధాన అర్చకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ తెలిపారు. అయితే ఈ ఏడాది పా డుకున్న కౌలు మొత్తాన్ని తొలి ఏడాదిగా తొలి ఏడాది మొత్తంగా తక్షణం చెల్లించడం జరిగిందని, వచ్చే ఏడాది ఇదే సమయానికి దేవాలయ శాఖ అధికారులు నిర్దేశించిన తేదీ నాటికి తిరిగి ఇదే మొత్తాన్ని వచ్చే ఏడాది , ఆ తదుపరి ఏడాది కూడా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే దేవాదాయ శాఖ అధికారులు చెప్పిన తేదీల్లోగా కౌలు చెల్లించినట్లయితే ఆ భూములకు తిరిగి వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా మూడు ఏళ్ల పాటు పాడుకున్న రైతులు ఒక ఏడాది నష్టపోయిన మరుసటి ఏ దాడి లాభపడే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. వర్షాలు సైతం పడుతున్న లెక్కచేయకుండా వేలం పాటల్లో రైతులు పాల్గొని ప్రశాంతంగా వేలంపాటలు నిర్వహించినందుకు ప్రతి రైతుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశిల సోమేశ్వర ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి, బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు,స్థానిక టీ డి పి నాయకులు దాసరి శ్రీనివాసులు, బొడ్డేపల్లి అంకయ్య, సతీష్ నాయుడు, నాగేంద్ర, చిన్న, మాజీ ఎంపీపీ నన్ను దీనయ్య, ప్రసాద్ తదితరులుూాల్గొన్నారు.


ఆలయ భూముల కౌలు వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రసన్నను కలిసిన మధుసూదన్ రెడ్డి

**నెల్లూరు, అక్టోబరు 23:**
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ విభాగం నెల్లూరు జిల్లా కార్యదర్శి గా కోడూరు మధుసూధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండలం వైసీపీ సీనియర్ నాయకులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ప్రసన్న కుమార్ రెడ్డిని కలిసిన మధుసూదన్ రెడ్డి

# మూలస్థానేశ్వరాలయంలో కార్తీక మాసోత్సవాలను విస్తృత ఏర్పాట్లు

## రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష..

**నెల్లూరు, అక్టోబర్ 23:**
పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అధికారులకు సూచించారు.గురువారం ఉదయం మూలాపేటలోనిమూలస్థానేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆర్డివో సమీక్షాసమావేశంనిర్వహించారు.శాఖలవారీగా చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డివో అనూష మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభమైందని, నవంబరు నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీక మాసోత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈనెల 27న మొదటి కార్తీక సోమవారం, వచ్చేనెల 3న రెండవ కార్తీక సోమవారం, 10న మూడవ కార్తీక సోమవారం, 17న నాల్గవ కార్తీక సోమవారం, ఈనెల 30న కోటి సోమవారం, వచ్చేనెల 5న కార్తీక పౌర్ణమి వంటి ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. శివాలయం వెనుకవైపున పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అగ్నిమాపకశాఖ,విద్యుత్శాఖ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.అన్నిశాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్తీక మాసోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగాఆర్డీవోపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్దన్రెడ్డి,ఈవోఅర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి,ఆలయప్రధానార్చకులు వందవాశి శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష

# కండలేరు జలాశయాన్ని పరిశీలించిన సోమిరెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 23 :**
భారీ వర్షాలతో కండలేరు జలాశయం నిండుకుండలా మారిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కండలేరు జలాశయం వద్ద స్పిల్ వేను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. అయన వెంట ఎస్ఈ సుబ్రహ్మణ్యే శ్వరరావు,డ్యాం ఈఈ గజేంద్రరెడ్డి, ఎడమ కాలువ ఈఈ అనిల్ కుమార్ రెడ్డి,డీఈ శివారెడ్డి, తహసీల్దార్ శివకృష్ణ ఉన్నారు. వరద పరిస్థితిపై చర్చించారు. స్పిల్ వే వద్ద అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ స్పిల్ వేలో మూడు గేట్లు ఉన్నాయని, వీటి ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే ఏర్పాటు ఉందన్నారు. 68 టీఎంసీల సామర్థ్యం కలిగిన కండలేరులో ఇప్పటికే నిల్వ 60 టీఎంసీలు దాటిందని, పరివాహక ప్రాంతంలో భారీవర్షాలు కొనసాగితే స్పిల్ వే గేట్లు తెరవక తప్పని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గేట్లు తెరిస్తే వరద జలాలు ఇక్కడి నుంచి 14 కిలోమీటర్లు మేర ప్రవహించి దేగపూడి వద్ద కండలేరు వాగులో కలవాలన్నారు. స్పిల్ వే దిగువ ప్రాంతంలో 560 మీటర్ల మేర అటవీ భూమి ఉందని కాలువ తవ్వేందుకు అటవీశాఖ అభ్యంతరం చెబుతోందన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు కాకుండా వరద నీరు సాఫీగా వెళ్లి కండలేరు వాగులో కలిసేందుకు కొత్తగా రూ.95 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఇది చాలా అత్యవసరమైన పని అని వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. కీలకమైన స్పిల్ వే కాలువల పనులతో పాటు అటవీ అనుమతుల సాధనను విస్మరించి కండలేరు ఎడమ కాలువ లైనింగ్ చేయించారన్నారు. కండలేరు ఎడమకాలువకు లైనింగ్ చేయించమని రైతులు అడిగారని, మొదటి ప్రాధాన్యత స్పిల్ వే వద్ద కాలువల తవ్వకానికి ఇవ్వాలి అన్నారు. పెంచలకోన ప్రాంతంలో భారీ వర్షాలు కొనసాగివుంటే పరిస్థితి ఏంది అన్నారు. న్ని గ్రామాలు ప్రమాదానికి గురవుతాయో తెలుసా అన్నారు. ప్రజలకు ఏది అవసరమో తెలుసుకోకుండా కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యమివ్వడం దుర్మార్గం న్నారు. వైసీపీ హయాంలో ఇరిగేషన్, వ్యవసాయంతో పాటు కీలకమైన శాఖలను మూతేశారు న్నారు. వారికి డబ్బులు వచ్చే శాఖలకే పెద్దపీట వేశారని, ప్రస్తుత పరిస్థితి జిల్లా కలెక్టర్ కూడా అర్థం చేసుకున్నారు


కండలేరు స్పిల్ వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

న్నారు. రూ.95 కోట్ల ప్రతిపాదనలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తాను న్నారు. అటవీశాఖకు 560 మీటర్ల మేర భూమికి ప్రత్యామ్నాయంగా ఉదయగిరిలో భూములుచూపించారు న్నారు. ప్రజావసరాల నేపథ్యంలో అటవీశాఖ కొన్ని వెసులబాట్లు ఇవ్వాలి న్నారు. ప్రతి విషయంలో నియమ, నిబంధనల పేరుతో అడ్డు తగలడం సరికాదు.అడవిలో ఎర్రచందనం చెట్లను నరికేవారిని పట్టుకుని జైళ్లలో వేయండి. కానీ రైతులు, ప్రజల ప్రయోజనాల విషయంలో మాత్రం సానుకూలంగా స్పందించాలన్నారు. స్పిల్ వే వద్ద 560 మీటర్లలో కాలువ తవ్వితే అడవి మూతపడిపోతుందా అన్నారు. కాలువ తవ్వితే నీళ్లు సాఫీగా దిగువకు వెళ్లిపోతాయి.లేదంటే అటవీ ప్రాంతం కూడా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే గాక, రైతుల పొలాలు కూడా మునిగిపోయే పరిస్థితి న్నారు. పులికల్లు, పర్వతాపురం, అంకుపల్లి, వావింటపర్తి తదితర గ్రామాలు ప్రమాదంలో పడతాయి డీఎఫ్ఓల నుంచి రాష్ట్ర ఉన్నతాధికారుల వరకు ఈ అంశాన్ని సీరియస్గా తీసుకుని కాలువ తవ్వకానికి అనుమతులు ఇవ్వాలి న్నారు. జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక దృష్టి పెట్టి అటవీ అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇక్కడి ప్రజల అవసరాలను సీఎంకు వివరించి రూ.95 కోట్లు మంజూరుము అన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు టిడిపి అధ్యక్షులు టీ.మస్తాన్ బాబు, పి. వెంకటరత్నం నాయుడు,మండల వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం నివారణకు సర్కార్ మరిన్ని చర్యలు

## క్యూఆర్ కోడ్ ప్రారంభం.. ఎమ్మెల్యే ఇంటూరి ..

**నెల్లూరు, అక్టోబర్ 23:**
నకిలీ మద్యం నివారణకు ఏపీ సర్కార్ మరిన్ని చర్యలు చేపట్టిందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఏపి ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సురక్ష యాప్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఎస్ శ్రీనివాసరావు, ఎక్సైజ్ ఎస్ ఐ కే. తేజస్వార్, ఎస్సై ఎస్ రేవతి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన,నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా పలు నిబంధనలు ఎక్సైజ్ శాఖ అమల్లోకి తెచ్చింది.ఇకపై ప్రతి మద్యం బాటిల్ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన పెట్టింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్పై ఉన్న క్యూఆర్ కోడ్ ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధన పెట్టింది. ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ విక్రయించే మద్యం %లు=% కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది,నాణ్యమైనదని ధృవీకరించాం అని బోర్డులు పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది కావున వినియోగదారులు అందరు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని బాటిల్ పై ఉన్న హాలోగ్రామ్ను స్కాన్ చేసి కచ్చితమైన మద్యము అని నిర్ధారణ చేసుకొనవలసినదిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు తెలియజేశారు.


క్యూఆర్ కోడ్ను ప్రారంభించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు సన్మానం

## సిపిఐ జిల్లా నాయకులు..

నెల్లూరు, అక్టోబర్ 23:
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, బి సురేష్ బాబు, పి శంకర్ కిషోర్ విజయవాడ సిపిఐ కార్యాలయంలో గురువారం కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ కి రథసారథిగా యువ నాయకత్వాన్ని ఎన్నుకోవడం కమ్యూనిస్టు పార్టీఉద్యమానికి బలోపేతానికి నాంది,విద్యార్థి యువజన నాయకుడిగా రాష్ట్రంలో అనేక సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఈశ్వరయ్య ఈరోజు రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా పేద ప్రజల రైతు సమస్యల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల మీద నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థి నాయకుడి నుండి నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు.



ఈశ్వరాయని సత్కరించిన జిల్లా సిపిఐ నాయకులు

# అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**నెల్లూరు,అక్టోబర్ 23:**
యువజన సంక్షేమ శాఖ , సెట్నెల్ %-% నెల్లూరు వారి ఆధ్వర్యం లో జిల్లా స్థాయి యువజనోత్సవాలు గురువారం డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరం లో స్ఫూర్తి నింపడానికి శ్రీ స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని అందులో "స్వయంకృషి పట్టుదల దృడసంకల్పం ఈ మూడు మనల్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది అనే ప్రసంగాన్ని యువతకు తెలియజేస్తూ యువత దానిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. నెల్లూరు సెట్నెల్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎ. నాగేశ్వర రావు, మాట్లాడుతూ యువత అందరూ శ్రీ స్వామి వివేకానందుని బాటలో నడవాలని యువతను ఉద్దేశించి పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజియాన్ని చేకూరుస్తుందనిఒక్క రోజులో ఏమి సాధించలేమని తెలియజేశారు. డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్!!గిరి మాట్లాడుతూ యువత అందరూ మందలో ఒక్కరిగా ఉండకండి, వందలో ఒక్కరిగా ఉండటానికి ప్రయత్నించాలని తెలియజేశారు. డి.కె.డబ్ల్యూ ప్రభుత్వ జూనియర్ కళాశాల , డాక్టర్!! ఎం రమణారెడ్డి మాట్లాడూతూ ఈ దేశం పురోగతి సాధించాలన్న యువతను విజ్ఞానవంతులుగా,నిపుణులుగా తీర్చిదిద్దుకోవాలని అనే శ్రీ స్వామి వివేకానంద సూక్తిని తెలియజేశారు. జానపద నృత్యం (గ్రూప్)లో కె. నిఖిత బృందం మొదటి స్థానం, జి. సుప్రియ బృందం రెండవ స్థానం, జానపద సంగీతం (గ్రూప్) నందు వి.యస్.ఆయాన బృందం మొదటి స్థానం, టి. భవాని బృందం రెండవ స్థానం, కథా రచనలో ఆర్.మహేష్ మొదటి స్థానం , వి. మహిత రెండవ స్థానం, పెయింటింగ్లో కె. వైష్ణవి మొదటి స్థానం, వి. చందన రెండవ స్థానం , ప్రసంగ పోటీలో బి. అభిషేక్ మొదటి స్థానం, షేక్ రజియా రెండవ స్థానం, కవిత రచనలో చదలవాడ జైస్వాల్ మొదటి స్థానం, యం కవిత రెండవ స్థానం, సైన్సు మేళా నందు మొహమ్మద్ జహీర్ అహ్మద్ బృందం మొదటి స్థానం, డి. సీతా మహాలక్ష్మి బృందం రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ. మహేంద్ర రెడ్డి, జిల్లా యూత్ అధికారి, నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు, డా!! కె. ఈశ్వరమ్మ, కల్చరల్ కన్వీనర్ , డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెట్నెల్ మేనేజర్ శ్రీ బి. శ్రీనివాస రావు గారు, సెట్నెల్ సూపరింటెండెంట్ శ్రీ యం.డి. గయాస్ అహ్మద్ మరియు సెట్నెల్ %d% కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విక్రమ సింహపురి వైస్ ఛాన్స్లర్ అల్లం శ్రీనివాస రావు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

# నేడు యధావిధిగా పాఠశాలలు, జానియర్ కళాశాలు

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 23 :**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలు శుక్రవారం నుంచి యధావిధిగా పనిచేస్తాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జానియర్ కళాశాలలు కూడా యధాప్రకారం పనిచేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.



# షేక్ సంషీర్కు కారుణ్య నియామక ఉత్తర్వులు

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 23 :**
కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అందించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో షేక్ సంషీర్కి సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్గా నియమిస్తూ కలెక్టర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. సంషీర్ తండ్రి చాన్ బాష ఇరిగేషన్ శాఖలో మ్యాన్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ మరణించడంతో,కారుణ్య నియామకం ద్వారా సంషీర్ కు ప్రభుత్వ ఉద్యోగాన్ని కలెక్టర్ కేటాయించారు.విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.


కలెక్టర్ హిమాన్షు శుక్లా నుంచి నియామక పత్రం అందుకున్న షంషీర్

# కేరళకు వెళ్తున్న చంద్రను సత్కరించిన అరిగెల సాయి

**నెల్లూరు, అక్టోబర్ 23 :**
సిపిఐ సీనియర్ నాయకులు కేరళ చంద్రను సిపిఐ జిల్లా కార్యదర్శి ఘనంగా సత్కరించారు. కేరళలో పుట్టి పెరిగి చిన్నతనంలోనే నెల్లూరుకి వచ్చిన చంద్ర భారత కమ్యూనిస్టు పార్టీ యువజన విభాగంలో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదుగుతు జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. దాదాపుగా 40 సంవత్సరాలు నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీలో పోరాటాలలో పాల్గొన్న చంద్ర వయసు రీత్యా స్వస్థలానికి వెళ్లాలనే తలంపుతో తన కుటుంబ సభ్యులతో కలిసి తిరిగి కేరళకు వెళుతున్న సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ఘనంగా సత్కరించారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకొని కోలుకొని తిరిగి నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీలో పనిచేసేందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


చంద్రను సత్కరించిన సిపిఐ సీనియర్ నాయకులు

# మాజీ సర్పంచ్ తండ్రి మృతికి సంతాపం

## మాజీమంత్రి ప్రసన్న..

**నెల్లూరు,అక్టోబర్ 23 :**
విడవలూరు గ్రామ వైసీపీ సర్పంచ్ యాటగిరి ప్రవీణ్ కుమార్ తండ్రి యాటగిగి బాబు రావు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. మన్మధరవుపేటలో గురువారం జరిగిన ఉత్తరక్రియల్లో మాజీమంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసిసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. బాబు రావ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు, విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి , వైసీపీ సీనియర్ నాయకులు కొండూరు వెంకట సుబ్బారెడ్డి , బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి , స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రసన్న పలువురు నాయకులు

# సురక్ష యాప్‌తో కల్తీ మద్యానికి చెక్

## సిఎస్‌తో నీతి ఆయోగ్ సిఇఓ భేటీ


**అమరావతి, అక్టోబర్ 23:**
పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు.

అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు.

కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝూర?ండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు,విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య–అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐటిఐ ఇతర నైపుణ్య–శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది. పూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు,ఉద్యోగ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది.అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుందన్నారు..

## మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా రాజేంద్రనాథ్ యాదవ్

**అనంతపురం రూరల్, అక్టోబర్ 23:**
మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా రాజేంద్రనాథ్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులును సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



## రూ.6 కోట్లతో వాడపల్లి క్షేత్రానికి ఏటిగట్టు రోడ్డు

**వాడపలి, అక్టోబర్ 23:**
కోనసీమ తిరుమలగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి 216వ నంబర్ జాతీయ రహదారి నుంచి గోదావరి గట్టు మీదుగా నేరుగా చేరుకునేందుకు వీలుగా నూతన రహదారి నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమోదం తెలిపారు. రూ.6 కోట్లు పంచాయతీరాజ్ నిధులు మంజూరు చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వాడపల్లి క్షేత్రానికి రాకపోకలు సాగించే భక్తుల ప్రయాణ కష్టాలు తీరతాయి. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు పవన్ కళ్యాణ్ ని కలిసి వాడపల్లి ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పేరున్న వాడపల్లి ఏడు వారాల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రోజు రోజుకీ భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోందని, రావులపాలెం మీదుగా ఉన్న ప్రస్తుత రహదారి ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ రద్దీతో భక్తులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. 216 జాతీయ రహదారి నుంచి ఏటిగట్టు మీదుగా 7 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే.. ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి తక్షణం నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్డుని అభివృద్ధి చేస్తే భక్తులు గోదావరి తీరాన ప్రయాణించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు.

### ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై ప్రజతకు అవగాహన.. మడకశిర ఎక్సైజ్ ఎస్ఐలు శంకర్, వెంకటేష్..

**రొళ్ల, అక్టోబర్ 23 :**
నాణ్యమైన మద్యం వినియోదారుడికి అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మడకశిర ఎక్సైజ్ ఎస్ఐలు శంకర్, వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వీర క్యాతమ్మ మద్యం దుకాణం ఆవరణంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై మద్యం ప్రియులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాప్ ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుందన్నారు. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ సమస్త వివరాలు కస్టమర్ కళ్ల ముందు కనిపించేలా ఈ యాప్ ను రూపొందించారన్నారు. దాని ధర..? ఎక్కడ తయారైంది, ఏ బ్రాండ్, ఏ డిపో నుంచీ సప్లై చేశారు. ఇలా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయినీ వివరించారు.ముఖ్యంగా ఆ మద్యం బ్రాండ్ పేరు, ఆ బాటిల్ ఎంఎల్ సైజ్, బ్యాచ్ ఐడీ, దాని ఎమ్మార్పీ, తయారు చేసిన కంపెనీ లోకేషన్ వివరాలు, తయారు చేసిన తేదీ, టైం, అది ఏ లిక్కర్ డిపో 3 నుంచీ స్లై చేశారు. ఏ రిటైల్ దుకాణంలో అమ్మకానికి అందుబాటులో ఉంది తదతర వివరాల్లో క్షణాల్లో తెలిసిపోతుందన్నారు. ఒక వేళ స్కాన్ చేసినా వివరాలు నాట్ ఫౌండ్ అని లేదా ఇన్ వ్యాలీడ్ స్టాక్ అని వస్తే అది నకిలీ మద్యంగా భావించవచ్చు అన్నారు. కస్టమర్లు ఫిర్యాదు చేయకుండానే ఆ వివరాలు ఎక్సైజ్ శాఖ దృష్టికి వెళ్తాయన్నారు.



సురక్ష యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఈ యాప్ వల్ల కస్టమర్లు నకిలీ, కల్తీ మద్యం పాలు కాకుండా తమను తాము కాపాడుకునేందుకు వీలవుతుందన్నారు.
ఎవరైనా ఈ ఎక్సైజ్ సురక్ష యాప్ ను సులభంగా వాడొచ్చన్నారు. కస్టమర్లు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని ప్లే స్టోర్లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్ లోడ్ చేసుకోనీ. యాప్ ఇన్స్టాల్ అవగానే కస్టమర్, రిటైలర్ ఆప్షన్లు చూపుతుందన్నారు. కస్టమర్ ఆప్షన్ ఎంపిక చేసి తర్వాత కస్టమర్లు తాము కొనుగోలు చేసే బాటిల్ ఉన్న హీల్ స్టిక్కర్ ను యాప్లోలోని స్కానర్ ద్వారా స్కాన్ చేయగా...కింద సెక్యూరిటీ కోడ్(క్యాప్చా)ను ఎంటర్ చేయగానే ఆ బాటిల్ వివరాలు అన్నీ ప్రత్యక్షం అవుతాయినీ మద్యం ప్రియులకు సూచనలు చేసి అవగాహన కల్పించారు.

## వైభవంగా శ్రీ బసవేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

**అమరాపురం, అక్టోబర్ 23:**
అమరాపురంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ బసవేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు ఈనెల 22 బుధవారం నుండి మొదలు కార్తీక మాస పూజలు నవంబర్ 20వ తేదీ గురువారం వరకు వైభవంగా పూజా కార్యక్రమాలు వీరసేవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం పౌర్ణమి శివ దీపోత్సవం ( శివన్న చత్రము) శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నందు రాత్రి దీపాలంకరణ మరియు 8 30 నిమిషాలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం వీరసేవ సమితి వారిచే నిర్వహించనున్నట్లు తెలిపారు.. నవంబర్ 20వ తేదీ గురువారం లక్ష దీపోత్సవం శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయము నందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.లి శ్రీ బసవేశ్వర స్వామికి కార్తీక మాస విశేష పూజలులి శ్రీ బసవేశ్వర స్వామికి గురువారం రాత్రి అర్చకులు సచిన్, సుజన్ అభిషేకం పంచామృత అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం శివలింగాలకు అభిషేకం, పంచామృత అభిషేకం అర్చకులు బసవేశ్వర విశేష పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శివలింగాలకు పూజలు చేస్తున్న దృశ్యం
శ్రీ బసవేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న సచిన్ సృజన్

## బిఎస్పీ వైద్య పోరాట ధర్నా

### "పిపిపి హటావో - బహుజన్ బచావో" .. బిఎస్పీ జిల్లా అడ్వైజర్ హరి ప్రసాద్ .

**అనంతపురం రూరల్, అక్టోబర్ 23:**
పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్షిప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా బిఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైద్య పోరాట ధర్నా పెనుగొండ ఆర్.డి.వో ఆఫీస్ వద్ద నిర్వహించారు. ఈ వైద్య పోరాట ధర్నాలో బిఎస్పీ జిల్లా అడ్వైజర్ హరిప్రసాద్ ప్రసంగిస్తూ బహుజనులు మైనారిటీలకు పూర్తి నష్టం వాటిల్లే %ఐఐఐ% విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య కళాశాలల పిపిపి విధానం పేద ప్రజల భవిష్యత్తుకు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ అన్యాయానికి వ్యతిరేఖంగా పోరాటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలలో భాగమే పెనుగొండ వైద్య పోరాట ధర్నా అని తెలిపారు. పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్షిప్ విధానం అంటే మన ప్రజా వనరులను, మన పాఠశాలలు, మన ఆసుపత్రులు, మన రోడ్లు, మన భూములను, లాభాపేక్షతో మాత్రమే శ్రద్ధ వహించే ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పడానికి ఇది ఒక అందమైన పేరు పిపిపి అని తెలియజేశారు. అంతేకాకుండా ఈ కూటమి ప్రభుత్వం %ఐఐఐ% కింద 10 వైద్య కళాశాలలను నిర్మించాలనుకుంటోంది. బాగానే ఉంది. కానీ దీనికి మూల్యం ఎవరు చెల్లిస్తారని, ఆకాశాన్ని అంటుతున్న ఫీజులను భరించలేని మన పేద దళిత, ఆదివాసీ, విద్యార్థులు ఎంబిబిఎస్ విద్యకు, వైద్యానికి దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది అని, రాజధాని అమరావతి "గ్లోబల్ సిటీ" కోసం రైతుల నుంచి భూములను లాక్కున్న ప్రభుత్వం రైతులకు, కార్మికులకు ఇప్పటికీ న్యాయం చేయలేదని వారు పూర్తిగా నష్టపోయారని, %ఐఐఐ%ని బిఎస్పీ ఎందుకు తిరస్కరిస్తుందంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంకు %ఐఐఐ% విధానం పూర్తి వ్యతిరేకం అని, మరీ ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవలు విలాసవంతమైనవిగా, ఖరీదైన వ్యవహారంగా అవుతుంది అని, విద్య ఒక ప్రత్యేక హక్కుగా మారుతుందని మరియు మన ప్రజా సంపదను ధనవంతులకు ఆట స్థలంగా మారుస్తుందని, %ఐఐఐ%–జనసేన–%దీఐఐ% కూటమి ప్రభుత్వం %ఐఐఐ% అభివృద్ధిని తెస్తుందని పేర్కొన్నారు. కానీ ఎవరి అభివృద్ధి? ప్రజలది కాదు, రోజూ శ్రమించే 85% బహుజనులు కూడా కాదని, అభివృద్ధి అంటే మన రోడ్లపై సుంకాలు, మన రాష్ట్రంపై అప్పులు ఇవన్నీ వారి కార్పొరేట్ స్నేహితులకు లాభాలు మాత్రమేనని తెలియజేశారు. బిఎస్పీ ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతుందని, పిపిపిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, పిపిపి ని వెంటనే రద్దు చేయాలని, మన ఆసుపత్రులు, కళాశాలలు మరియు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడం ఆపాలని డిమాండ్ చేశారు. బహుజన హక్కులను రక్షించాలనీ, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు మరియు మైనారిటీలకు ఉచిత విద్య మరియు ఆరోగ్య సంరక్షణను కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ వైద్య పోరాట ధర్నా మన శక్తి – బహుజనులుగా మన ఐక్యత అని కొనియాడారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, బి.సి లకు రిజర్వేషన్లు, బిసి కుల జన గణన ఏవిధంగా అయితే బిఎస్పీ దేశ వ్యాప్తంగా పోరాటం చేస్తున్నదో, అదే విధంగా పిపిపి విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాడుతుందని, ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు శక్తియుక్తులన్నింటినీ ఉపయోగిస్తుందని తెలిపారు. పిపిపి వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా హైకోర్టులో బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ప్రజావాజ్యం పిల్ ప్రారంభం మాత్రమే అని, ఈరోజు పెనుగొండ లో జరుతున్న బిఎస్పీ వైద్య పోరాట ధర్నా ద్వారా కూటమి ప్రభుత్వ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఒకటే తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ బహుజనులు మౌనంగా ఉండరని, ప్రజా వ్యతిరేక ప్రైవేటీకరణ ఖచ్చితంగా అడ్డుకుని తీరుతామని సందేశం పంపుతున్నామన్నారు. "పిపిపి హటావో, బహుజన్ బచావో!" అంటూ బాబాసాహెబ్ నీలి జెండాలతో బిఎస్పీ న్యాయం కోసం, సమానత్వం కోసం, పేద బడుగు, బలహీన మరియు మైనాటీ బహుజనుల భవిష్యత్తు కోసం పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు..

## పట్టుదల తో చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించండి

### కెజిబివి స్కూల్ ఆకస్మికంగా తనిఖీ.. జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ స్నేహలత..

**కోసిగి, అక్టోబర్ 23:**
కెజిబివి పాఠశాలలో 10 తరగతి చదువు తున్న విద్యార్థినీ లు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని , మీ భవిష్యత్తు ను బంగారు భవిష్యత్తుగా మార్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ స్నేహలత అన్నారు. గురువారం నాడు కోసిగిలోని కెజిబివి పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాల రికార్డులను విద్యార్థినీయుల భోజనానికి సంబంధించిన మెనూ, నూ ఆమె పరిశీలించారు.అలాగే స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి , పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ లకు సంబంధించి సకాలంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విదంగా కృషి చేయాలని సూచించారు.అలాగే కెజిబివి పదవ తరగతి చదువుతున్నా విద్యార్థినీ లతో ఆమె ప్రత్యేకంగా సమావేశమై సమయం వృధా చేసుకుండా ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.ఇందులో ప్రిన్సిపాల్ షాభానా అజ్మీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోసిగి కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన జీసీడీఓ స్నేహలత

## ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం కోసం జరుగుతున్న సదస్సు జయప్రదం చేయండి

**కోసిగి, అక్టోబర్ 23 :**
ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణ పనులు, వెంటనే చేపట్టాలని పులికనుమ ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి కోసిగి చుట్టుపక్క గ్రామాలకు సాగునీరు తాగునీరు అందించాలని వలసలు నివారించి ఉపాధి కల్పించి రోజుకు 600 వేతనం ఇవ్వాలని కోరుతూ సిపిఎం కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో 27వ తేదీ కోసిగి శ్రీ సిద్దారూడ స్వామి మఠం నందు జరుగు మండల సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం కోసిగి మండల నాయకులు రాముడు, వీరేష్ కోరారు. గురువారం వారు మాట్లాడుతూ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని దొడ్డిబెడగల్ చిన్న బొంపల్లి పెద్ద బొంపల్లి ఐరన్గల్లు జంపాపురం సజ్జలగుడం తదితర గ్రామాల్లో విస్తృతంగా కరపత్రాల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కోసిగి మండలం నిత్యం కరువు కాటకాలకు నిలయం అయిందని సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్న ఇక్కడ రైతులు ప్రజలు సాగునీరుకు తాగునీరుకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఎల్ ఎల్ సి కింద ఆయు కట్టు భూమి ఉన్న నీళ్లు రాక ఆయు కట్టు కనుమరుగైపోయిందని దుద్ది మూగలదొడ్డి దొడ్డిబెడగల్ గ్రామాల్లో లిఫ్ట్ లు ఏర్పాటుచేసిన అవి పని చేయడం లేదన్నారు. దీంతో రైతులు సాగునీరుకు నోచుకోవడం లేదని అన్నారు.. కందుకూరు అగసనూరు గ్రామాల్లో లిఫ్టు కూడా మూతపడ్డాయని కొత్తగా మంజూరు అని ఐరన్ గల్లు లిఫ్ట్ పనులు నిలిచి పోవడంతో ఆ గ్రామ రైతులు సాగునీరుకు నోచుకోవడం లేదన్నారు.ఇక్కడ పులికను ప్రాజెక్టు ఉన్న కోసిగి మండలం రైతులకు ప్రజలకు ఎలాంటి ఉపయోగము లేదని, రైతులు వర్షం మీద ఆధారపడి పంటలు సాగు చేయడం వల్ల వ్యవసాయ కూలీలకు పని దినాలు తగ్గి కేవలం నాలుగు నెలలు మాత్రమే పనులు ఉంటాయి మిగతా రోజుల్లో దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు . ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఈ ప్రాంత రైతులు వ్యవసాయ కూలీలు దుస్థితి మాత్రం మారడం లేదని కావున కోసిగి మండలం లో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కోసిగి మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోన ఈనెల 27వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నామని కావున ప్రజలు రైతులు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు విద్యార్థి యువజన సంఘాలు ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని సూచనలు సలహాలు ఇచ్చి సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఇంకా ఊహా లోకేంలోనే బతుకుతున్న జగన్

### దేవినేని ఉమామహేశ్వరరావు ..

**విజయవాడ రూరల్, అక్టోబర్ 23:**
టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం గొల్లపూడి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గత ఐదేళ్ళ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి ఇప్పటికీ ఊహాలోకంలోనే జీవిస్తున్నారని, ఆయన చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "ఓటమి నీలో తెచ్చిన మార్పు ఏమిటి జగన్ రెడ్డి? అంటూ ఆయన ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో రెండు గంటలు చెప్పే ప్రెస్ మీట్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఆయన అబద్ధాలు, అసత్యాలు, బురద జల్లే పనులతోనే ఎదురుదాడి చేస్తున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో జరిగిన అవకతవకలు నకిలీ మద్యం కుంభకోణం గురించి మాట్లాడుతూ, "తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో గత ఐదేళ్లలో నకిలీ మద్యం కుంభకోణంతో వేలాది కోట్లు కొల్లగొట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ములకలపల్లి, ఇబ్రహీపట్నం నకిలీ మద్యం ఘటనల్లో సిట్ విచారణలో వాస్తవాలు బయటకు వస్తుండటంతో జగన్ రెడ్డి తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని విమర్శించారు. "గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడిన వీడియో ఎందుకు చూపించలేకపోయావు?" అని జగన్‌ను ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దేశ–విదేశాల్లో తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తుండటం జగన్ ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. "భారతదేశంపై ఉన్న ప్రేమ, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది" అని ఆయన పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో జగన్ పాలనను తప్పుబట్టిన దేవినేని ఉమా, "టిడిపి హయాంలో భోగాపురం ఎయిర్ పోర్టు కడుతుంటే ఎందుకు ఇన్ని వేల ఎకరాలని మాట్లాడిన నువ్వు... ఇంత ఆలస్యం కావడానికి నీ ఐదేళ్ల పాలనలో చేసిన విధ్వంసం కారణం కాదాఅని అన్నారు. అలాగే, హైటెక్ సిటీ, షంషాబాద్ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని, అప్పట్లో ఆయన నిక్కర్లు వేసుకుని తిరుగుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆర్థిక అంశాలపై మాట్లాడుతూ, "గత ఐదేళ్లు పెన్షనర్లకు జీతాలివ్వడానికి ఏడ్చిన నువ్వు ఈ రోజు డిఏల గురించి మాట్లాడుతున్నావు! ఉద్యోగులకు వేలకోట్లు బకాయిలు పెట్టిన నువ్వు నేడు మొసలి కన్నీరు కారుస్తూ నాకు పదవిలేదు, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని ఏడుస్తున్నావు!" అని దేవినేని ఉమా విమర్శించారు.

## 20రోజుల్లో రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు

### గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఇంత ఆలస్యం.. ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 23:**
గత 8ఏళ్లుగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద.. 20 రోజుల్లో రాకపోకలు ప్రారంభిస్తామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గురువారం జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులతో కలిసి ఆమె రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ప్రస్తుతం పనులు ఎంతవరకు వచ్చాయి.. ఎప్పటిలోగా రాకపోకలు ప్రారంభిస్తారన్న అంశాల గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ 2017లో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ బ్రిడ్జి మంజూరైందన్నారు. మొత్తం 74 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసినట్లు చెప్పారు. అయితే పాత కాంట్రాక్టర్ 49 కోట్ల రూపాయల వరకు పనులు చేసి ఆ తర్వాత ఆలస్యం చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో దీని గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రకాష్ రెడ్డికి ప్రజల సొమ్ము దోచుకునే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు పరిష్కరించడం మీద లేదన్నారు. నిత్యం తమను విమర్శించే ప్రకాష్ రెడ్డి గత ఐదేళ్లలో ఈ బ్రిడ్జి పనులు ఎందుకు పూర్తి చేయించలేకపోయారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత స్థాయిలో దీని గురించి అనేకసార్లు మాట్లాడి తిరిగి పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని..2026 మే నెలలోపు ఈ పనులు పూర్తిస్థాయిలో జరుగుతాయన్నారు. అయితే మరో 20 రోజుల్లో ఈ బ్రిడ్జి మీదుగా రాకపోకలు కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు 8 ఏళ్ల సమస్యకు మరో 20 రోజుల్లో పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.





# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన దయ్‌కిరణ్, మణికంఠ

**యాడికి, అక్టోబర్ 23 :**

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ -17లో ఉదయ్ కిరణ, బీచ్ వాలీబాల్ అండర్ -14లో మణికంఠ ఎంపికయ్యారు. బుధవారం అనంతపురంలో జరిగిన డివిజనల్ స్థాయి టీం లన్ని కలిసి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్నాయి. ఇందులో యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఉదయ్ కిరణ్ అద్భుతంగా ఆడి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అండర్ 14 బీచ్ వాలీబాల్ పోటీలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మణికంఠ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 27 నుండి 29 వరకు పశ్చిమ గోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరఫున పాల్గొంటారు. ఉదయ్ కిరణ్. మణికంఠ స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చాటుతుండడం విశేషం యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు. పీఈటీలు. చంద్రకళ. శివశంకర్ ఉపాధ్యాయులు రవి కుమార్. ఇంతియాజ్ ఉపాధ్యాయుల బృందం వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.


ఉదయ్ కిరణ్


మణికంఠ



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు ఉపాధ్యాయుల బృందం

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**యాడికి, అక్టోబర్ 23 :**

యాడికి మండలం రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆఫీస్‌లో గురువారం బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతినెలా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ( శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పేద ప్రజలు వచ్చి సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. గురువారం నిర్వహించిన శిబిరంలో 60 మంది పాల్గొన్నారని, వారిలో 30 మంది ఉచిత ఆపరేషన్‌కు ఎంపిక చేశామన్నారు. వారిని బెంగళూరుకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించి ఉచితంగా గమ్యస్థానాలకు చేరుస్తామన్నారు. సెప్టెంబర్‌లో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఆపరేషన్లకు వచ్చిన వారికి ట్రెజరర్ లా ట్రెజరర్ అల్లా బకాష్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామనాథ్, రవి ప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్, రవి కుమార్ రెడ్డి, శేషానంద రెడ్డి, సూర్యనారాయణ, దివాకర్ రెడ్డి, ఎల్ఐసి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిండిన భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ ఎప్పుడైనా గేట్లు ఎత్తే అవకాశం

## పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తగా ఉండాలి కనేకల్ తాసిల్దార్ బ్రహ్మయ్య..

**కనేకల్ అక్టోబర్ 23:**

రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలంలోని భైరవానితిప్ప ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరగడంతో నీటిని దిగువ ప్రాంతం వదిలే అవకాశం ఉందని భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ అధికారుల సమాచారం మేరకు కనేకల్ తాసిల్దార్ బ్రహ్మయ్య గురువారం పత్రిక ప్రకటన ద్వారా మండల ప్రజలకు తెలిపారు. కర్నాటక లోని ఎగువ ప్రాంతంలోని వాణీవిలాస్ సాగర్ ప్రాజెక్టు నిండడంతో ఆ నీరు దిగువకు విడుదల చేశారు. భైరవానితిప్ప ప్రాజెక్టు కు గురువారం సాయంత్రానికి 700 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. రిజర్వాయర్ నీటిమట్టం 1652 అడుగులకు చేరుకుంది. పూర్తిగా నిండటానికి మరో మూడు అడుగులు మాత్రమే ఉంది. అయితే ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉండటంతో వేదవతి అదిరి ప్రాంతంలో కనేకల్ నుండి ఉరవకొండ వెళ్లే బస్సులు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా నదీపరివాహక అదేవిధంగాప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. డ్యాం గేట్ల ఎత్తే అవకాశం ఉన్నందున నదిలోకి ఎవరూ వెళ్లవద్దని, పశువులను వదల వద్దని తెలిపారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నరసాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వరుణ్ కుమార్

**బెళుగుప్ప, అక్టోబర్ 23 :**

బెళుగుప్ప మండలం నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి బి.వరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పిడి పద్మిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ బుధవారం అనంతపురంలో జరిగిన డివిజనల్ స్థాయి టీం లన్ని కలిసి జిల్లా స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల బాలుర విభాగంలో కళ్యాణదుర్గం డివిజన్ జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెళుగుప్ప మండలం నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి బి. వరుణ్ కుమార్ అత్యంత ప్రతిభను కనబరిచడం తో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29 వరకు తూర్పు గోదావరి లో జరగబోయే రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలలో అనంతపురం జిల్లా వాలీబాల్ జట్టు నుంచి బి.వరుణ్ కుమార్ పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనబోతున్న వరుణ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పిడి పద్మిని,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరచి జిల్లా జట్టుకు విజయం చేకూర్చాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


వరుణ్ కుమార్



వరుణ్ కుమార్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం బాలాజీ, పిడి పద్మిని, ఉపాధ్యాయ బృందం

# బెళుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నీరు

## అధికారులకు ఆదేశం.. మంత్రి పయ్యావుల కేశవ్...

**బెళుగుప్ప, అక్టోబర్ 23 :**

బెళుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం బెళుగుప్ప మండలం లోని బెళుగుప్ప,శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద సంబంధిత అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా బెళుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసనాయక్, డిఈ వెంకటరమణ, ఏఈఈ ఏ.సుదర్శన్,టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


శీర్పి వద్ద చెరువుకు నీరు వచ్చే కాలువలను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

# పంపనూరు ఆలయ అభివృద్ధికి దేవదాయ శాఖ ఆమోదం

**ఆత్మకూరు, అక్టోబర్ 23:**

మండల పరిధిలోని పంపనూరులో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి దేవదాయ ధర్మదాయ శాఖ అనుమతి ఇచ్చిందని ఆలయ ఈవో బాబు తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశానుసారం ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో దేవదాయ ధర్మదాయ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్టీ జోన్ -2 ఎస్. సతీష్ దేవస్థానాన్ని సందర్శించారు. దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. నూతనంగా నిర్మించబోయే ఆలయ నమూనాలను పరిశీలించిన తర్వాత నిర్మాణానికి ఆమోదం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖా సహాయ కమీషనర్ తిరుమల రెడ్డి , అనంతపురం అసిస్టెంట్ ఇంజనీర్ హరిత, ఇంజనీరింగ్ సిబ్బంది మహీంద్ర, ఆలయ అర్చకులు సీతారామమోహన్, జయరామయ్యా , కృష్ణ శాస్త్రీ , కార్యాలయ సిబ్బంది ఆనంద్ , బాలరాజు , రాజగోపాల్ , ఎర్రిస్వామి పాల్గొన్నారు.


పంపనూరు ఆలయాన్ని పరిశీలిస్తున్న దేవదాయ శాఖ అధికారులు


పంపనూరు ఆలయాన్ని సందర్శించిన సూపరింటెండెంట్ ఎస్. సతీష్ , జిల్లా అసిస్టెంట్ కమిషనర్ తిరుమల రెడ్డి

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

## మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..

**యాడికి, అక్టోబర్ 23 :**

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అన్నారు. జిల్లా మలేరియా అధికారి డి.ఓబుల ఆదేశాను ప్రకారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారం సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్ఎంల ఏం ఎఫ్ టు డైరీని పరిశీలించారు. ఏఎన్ఎంలు గ్రామంలో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పూతలు తీయాలన్నారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలన్నారు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే తప్పక పాటించాలని అన్నారు. ప్రతి సోమవారం వెక్టార్ కంట్రోల్ ప్రోగ్రామ్‌లో
డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలు, దిబ్బలను సకాలంలో గుర్తించి పంచాయతీ కార్యదర్శికి తెలియజేసి శుభ్రం చేయించాలన్నారు. ల్యాబును పరిశీలించి , రికార్డులన్నీ సక్రమంగా ఉంచుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ జుబేదా, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ అండ్ ఫిమేల్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్.శోభకుమారి ల్యాబ్ టెక్నీషియన్ శిరీష ఏఎన్ఎంలు.ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, ఏఎన్ఎంలు ఎమ్ ఎల్ హెచ్ పి లు మొదలగు వారు పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు


హాజరైన సిబ్బంది

# పోలీసులు, జవానుల సేవలు అమోఘం

**పెద్దపప్పూరు, అక్టోబర్ 23 :**

ప్రజా పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రస్థాయిలో పోలీసులు, దేశ సరిహద్దుల్లో జవానులు ఎనలేని కృషి చేస్తున్నారని ఎస్సై నాగేంద్రప్రసాద్ అన్నారు. గురువారం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుల అమరవీరుల స్మారక దినోత్సవం వల్ల భాగంగా పోలీసు సేవలు గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి చిన్నపాటి సమస్య వచ్చిన తక్షణమే పోలీసులు స్పందించి నాకు చర్యలు చేపడతారన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా ఎలాంటి చిన్నపాటి సమస్య వచ్చిన సొంత నిర్ణయం తీసుకోకుండా ముందస్తుగా పోలీసులకు సమాచారం అందిస్తే తక్షణమే తగు చర్యలు తీసుకుంటామన్నారు. మీ తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత స్థాయి చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని ఆశతో మిమ్మల్ని చదివిస్తుంటారు అన్నారు. వారి ఆశలను వమ్ము చేయకుండా పట్టుదలతో చదివి పై స్థాయిలో రాణించాలన్నారు.
కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ జూనియర్ కళాశాలలో ప్రతి ఏటా ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని భవిష్యత్తులో కూడా కళాశాలకు ఉత్తమ ఫలితాలు సాధించి పేరు తేవాలన్నారు. విద్యా బోధనలో ఎలాంటి సందేహం ఉన్న అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.వి నరసయ్య, శ్రీనివాసులు, లోకేష్, శశికళ, రమేష్ బాబు, రాజేష్ బాబు, సరస్వతి, అరుణ కుమారి, క్లర్కు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వివరిస్తున్న ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్




హాజరైన కళాశాల స్టూడెంట్స్

# నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నిండిన భైరవాన తిప్ప ప్రాజెక్ట్ .. తహసిల్దార్ అనిల్‌కుమార్...

**బెళుగుప్ప, అక్టోబర్ 23:**




భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీటితో పూర్తిగా నిండిన భైరవాన తిప్ప ప్రాజెక్ట్ ( బిటిపి ) నుండి కింద ఉన్న వేదవతి హగిరి నదికి నీటిని వదులుతున్న దృష్ట్యా బెళుగుప్ప మండలంలోని వేదవతినది హగిరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు బీటీపీ ప్రాజెక్టు పూర్తిగా నుండడం తో ప్రాజెక్ట్ కు కింద ఉన్న వేదవతి హగిరి నదికి నీటిని నేడు శుక్రవారం నుంచి వదులుతున్న దృష్ట్యా మండలంలోని హగిరి నది పరివాహక గ్రామాలైన రమినేపల్లి, బ్రాహ్మణపల్లి, గుండ్లపల్లి, శ్రీరంగాపురం, బూదివర్తి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ నీటి ప్రవాహం పెరిగినట్లయితే గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాల రెవిన్యూ అధికారులు గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ దండోరా వేయించి ప్రజలను హెచ్చరించాలన్నారు. వేదవతి హగిరి నది నీటి ప్రవాహంతో ఎటువంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

# రెండు నందుల క్షేత్రంలో కార్తీకమాసం పూజలు

**తాడిపత్రి, అక్టోబర్ 23:**

మండల పరిధిలోని చిన్నపొలమడ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు గురువారం కార్తీక మాసం రెండవ రోజున శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయంలో రెండు నందులు పరమ శివుడికి ఎదురుగా దర్శనమివ్వడం చాలా అరుదుగా భావిస్తారు. భక్తులే స్వయంగా శ్రీ ఉమామహేశ్వరస్వామికి అభిషేకాలు చేయడం విశేషంగా చెప్పవచ్చు.


రెండు నందుల నడుమ శ్రీ ఉమా మహేశ్వర స్వామి

# నిరంతరాయంగా తాగునీటి సరఫరాకు చర్యలు

## మంత్రి పయ్యావుల కేశవ్..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 23 :**

జిల్లా అంతటా నిరంతరాయంగా తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం రాత్రి అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు క్యాంప్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జిల్లా అంతటా సిపిడబ్ల్యూఎస్ పథకాలలో మెరుగుదల కనిపించాలని, ప్రజలకు రోజు తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు అవసరమైన ప్రాజెక్ట్ కు సంబంధించిన ప్రతిపాదనలపై మంత్రి అధికారులతో చర్చించారు. నీటి అంతరాయం కలగకుండా పంపుసెట్లను భర్తీ చేయాలని, ఎస్ఎస్ ట్యాంకులను నింపడం చేయాలని, కొనకొండ్ల ఎస్-ఎస్ ట్యాంకులో కూడా మెరుగుదల కనిపించేలా చూడాలన్నారు. ఎక్కడ తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, తదితరులు పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణ

**అనంతపురం రూరల్, అక్టోబర్ 23 :**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణను వ్యతిరేకంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై యస్. జగన్ మోహన్ రెడ్డి గారి సూచనల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కుందుర్పి మండలం కరిగానిపల్లి గ్రామంలో నిర్వహించారు.
వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు కుందుర్పి మండల కన్వీనర్, కె. హనుమంత రాయుడు,మాజీ సర్పంచ్, తిప్పేస్వామి నాయకత్వంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ, చేపట్టిన కోటి సంతకాల సేకరణ, కార్యక్రమం లో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాలు సేకరించారు.



# గ్రీన్ సారీలో మెహరీన్ మెరపులు




టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు నంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్



బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత
ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో

# రాశీఖన్నా భర్త భారీగా సంపాదన



తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళు ్గా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికంవిషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు. ప్రస్తుతం రాశీ రాసిన కామెంట్స్ చక్కర్లు కొడుతున్నాయి.

# రెడ్ కలర్ డ్రెస్‌లో శ్రీలీల



ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ూ% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారా



బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాలవిషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.